Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 65

బుధవారం
ఆగస్టు,16,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల- రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## 2024లో ఇంటి దగ్గరే మోదీ జెండా ఎగరవేస్తారులే..: ఖర్గే



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేస్తోంది. ముఖ్యంగా వచ్చే ఏడాది మళ్లీ ఆగస్టు 15న వస్తానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎద్దేవా చేశారు. "ఆయన వచ్చే ఏడాది జెండా ఎగరవేస్తారు.. కానీ, అది ఆయన ఇంటిపైనే. గెలిచిన వాళ్లు ఎప్పుడూ మేమే మళ్లీ మళ్లీ వస్తామని చెబుతుంటారు. కానీ, జయాపజయాలు నిర్ణయించాల్సింది ప్రజలు. ఇది ఓటర్ల చేతిలో ఉంది. 2024లో జాతీయ పతాకాన్ని మళ్లీ ఎగరవేస్తానంటూ 2023లోనే చెప్పడం గర్వాన్ని సూచిస్తోంది. ఆయన స్వాతంత్ర్య దినోత్సవం రోజున కూడా ప్రతిపక్షాలపై కామెంట్లు చేస్తూంటే.. దేశాన్ని నిర్మించేదెప్పుడు..?వచ్చే ఆగస్టు 15వ తేదీన మీముందు దేశం సాధించిన విజయాలనుంచుతాను" అని వ్యాఖ్యానించారు. ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు కావడానికి కారణాన్ని ఖర్గే వివరించారు. తనకు నేత్ర సంబంధిత సమస్యలున్నాయన్నారు. తొలుత ప్రొటోకా



డిల్లీ, దేశవ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. కోట బురుజుపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతినుద్దేశించి మాట్లాడుతూ.. 140 కోట్ల భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని మోదీ

### ప్రగతి భవన్‌లో జాతీయ జెండా ఎగురవేసిన

## ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్, : ప్రగతి భవన్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి కేసీఆర్‌జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సంతోశ్ కుమార్, ఎమ్మెల్సీలు మధుసూదనా చారి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, నవీన్‌రావు, సీఎంఓ అధికారులు, సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మరికాసేపట్లో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లోని స్మారకం వద్ద సీఎం కేసీఆర్ నివాళులు అర్పించనున్నారు. అక్కడి నుంచి నేరుగా గోల్కొండకు చేరుకుంటారు. కోటపై జాతీయ జెండా ఆవిష్కరించి ప్రసంగించనున్నారు.

### రాజస్థానీ బందేజ్ సాఫా తలపాగా ధరించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, : స్వాతంత్ర్య దినోత్సవం వేళ ప్రధాని మోదీ గత పదేళ్ల నుంచి ప్రత్యేక ఆకర్షణలో ఎర్ర కోట వేడుకల్లో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఆ వేడుకల కోసం ఆయన ధరించే తలపాగా ఎప్పుడూ ఆకర్షణగా ఉంటోంది. అయితే ఈసారి కూడా ప్రత్యేకమైన తలపాగాతో ఎర్రకోటపై ప్రధాని మోదీ దర్శనం ఇచ్చారు. ఆయన ఈసారి రాజస్థానీ సంప్రదాయ బందేజ్ సాఫా తలపాగా ను పెట్టుకున్నారు. ఆ తలపాగాతోనే ఆయన చరిత్రాత్మకమైన ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. గడిచిన పదేళ్ల నుంచి ప్రధాని మోదీ ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం రోజున రంగు రంగుల తలపాగాను పెట్టుకున్నారు. బందనీ ప్రింట్‌కు చెందిన రాజస్థానీ తలపాగాను ఈసారి పెట్టుకున్నారు. ఎల్లో, గ్రీన్, రెడ్ కలర్‌తో ఆ సాఫా తలపాగాను ప్రింట్ చేశారు. వైట్ కుర్తా, చురిదార్‌తో పాటు బ్లాక్ జాకెట్ వేసుకున్నారు. అయితే ఈ ఏడాది రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆయన ఈ గెటప్‌తో కనిపించినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



హైదరాబాద్, : రాష్ట్రంలోని గూడు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో కేసీఆర్ సర్కార్ డబుల్ బెడ్రూం ఇండ్లను కట్టించి ఇస్తున్న సంగతి తెలిసిందే. ఒక్క రూపాయికి కూడా పేదలకు ఖర్చు లేకుండా పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి ఇస్తోంది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని నిరుపేదలకు సీఎం కేసీఆర్ తీపి కబురు అందించారు. నేటి నుంచే హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లను అందజేస్తున్నదని కేసీఆర్ గోల్కొండ కోట వేదికగా ప్రకటించారు. గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. గతంలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన నివాసం

### నేటి నుంచే హైదరాబాద్‌లో

## లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు

# పంపిణీ..

### గోల్కొండ కోట వేదికగా ప్రకటించిన సీఎం కేసీఆర్

రైతు సంక్షేమంలో తెలంగాణ మేటి..

రూ.37 వేల కోట్ల పంట రుణాలు మాఫీ

ఆదివాసీలు, గిరిజనుల చిరకాల ఆకాంక్ష నెరవేర్చాం..

### ముఖ్యమంత్రి కేసీఆర్

### దేశానికే దిక్సూచిగా

# తెలంగాణ కార్యక్రమాలు



### మంత్రి హరీష్ రావు

సిద్దిపేట, : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి హరీష్ రావు పాల్గొని జా తీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడు తూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న మన భారతదేశానికి 76 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వాతంత్ర్య దినోత్స వేడుక లకు విచ్చేసిన ప్రతీఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

### కేసీఆర్ వైఖరి

## బాధించింది



### రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్

పుదుచ్చేరి, : స్వాతంత్ర దినోత్సవ వేళ రాష్ట్ర గవ ర్నర్ తమిళిసై సౌందర రాజన్ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పుదు చ్చేరికి లెఫ్టినెంట్ గవర్న ర్ గా ఉన్న ఆమె.. అక్కడి జరిగిన స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. ఈక్రమంలోనే ఆమె మాట్లాడుతూ...
గవర్నర్ ఇచ్చే తేనీటి విందుకు సీఎం గైర్హాజరవడం మంచిది కాదని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భం గా ఇచ్చిన తేనీటి విందు కార్యాక్రమానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం స్టాలిన్ వెళ్లక పోవడం బాధా కరం అన్నారు. తాను గవర్నర్ గా ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా తనతో ఇలాగే వ్యవహరిస్తున్నారని చెప్పారు.

సూర్యాపేట, : స్వరాష్ట్రంలో సాగు భూములు సస్యశ్యామలంగా మారాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం జిల్లాలో 3 లక్షల 42 వేల 465 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పంట సాగు 2023 నాటికి ఆరులక్షల 18 వేల 105 ఎకరాలకు విస్తరించడమే ఇందుకు తార్కాణమని వెల్లడించారు. నాలుగు లక్షల 16 వేల 500 మెట్రిక్ టన్నుల దిగుబడి నేడు 12 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడికి ఎదిగి రికార్డ్ సృష్టించిందని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో నిర్మితమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి అందుతున్న జలాలతోటే సూర్యాపేట జిల్లా సస్యశ్యామలంగా మారిందన్నారు. అమరుల త్యాగఫలం తోనే అందరమూ స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నా మన్నారు. ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తూ యావత్ భారతదేశానికి రోల్ మోడల్ గా మారిందన్నారు.విద్యుత్ రంగంలోనూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకోచ్చామని మంత్రి పేర్కొన్నారు.
ఆ ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసీఆర్‌దే నన్నారు.



### స్వరాష్ట్రంలో సాగు భూములు

# సస్యశ్యామలం

### విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు
### వైద్య రంగంలోనూ..: మంత్రి జగదీష్‌రెడ్డి



### అభివృద్ధి, సంక్షేమ పథకాలలో అగ్రగామిగా

# ఖమ్మం జిల్లా

### ప్రతినెలా 1500మందికి బిసి బంధు
### జెండ పండగలో మంత్రి పువ్వాడ వెల్లడి

ఖమ్మం, : స్వాతంత్ర్య పోరాటంలో మన జిల్లాకు విశిష్ట స్థానం ఉందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. అర్హులైన వారందరికీ ప్రతినెలా 15 వందల మందికి బీసీబంధు అందజేస్తున్నమన్నారు. జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఖమ్మం జిల్లా అగ్రగామిగా నిలుస్తుంద న్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాధి నిర్ధారణకు గాను రెండు కోట్ల 15 లక్షల రూపాయిలతో సి.టి స్కాన్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. జిల్లాలో 161 పల్లె దవాఖానాలు, 09 బస్తీ దవాఖానాలు ప్రారంభించా మని తెలిపారు. బనిగండ్లపాడు ఆరోగ్య కేంద్రానికి రూ.కోటి 56 లక్షలు మంజూరు చేశామన్నారు. జిల్లాలో 115 పాఠశాలలకు ప్రతి పాఠశాలకు రూ.9 లక్షల ఖర్చుతో 8, 9, 10 తరగతులకు డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు.

## ప్రజానాడి




నిజామాబాద్, : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మంగళవారం 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. వజ్రోత్సవాల ముగింపు వేళ జరుపుకుంటున్న సంబరాలు కావడంతో జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర రోడ్లు- భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి వేముల, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా కొనసాగిన శకటాల ప్రదర్శనను తిలకించారు.



### జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన

## మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

### అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

# ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

కోరుట్ల పట్టణంలో వివిధ ప్రాంతాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కోరుట్ల క్యాంప్ కార్యక్రమం లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎంతో మంది త్యాగ పురుషుల త్యాగల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని దీనిని కాపాడుకోవలసిన భాద్యత మనందరి మీద ఉన్న దని గుర్తు చేశారు. ప్రజలందరికి 77స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం లో అన్నం లావణ్య అనిల్ జెండా ఎగుర వేశారు ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని విధాల అభివృద్ధి చెందినదని అన్నారు. ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు ముక్కెర చంద్ర శేఖర్ జెండా ఎగుర వేశారు వివిధ కళాశాలల్లో, పాఠశాలలో ఆయా కరస్పాండెంట్లు జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో అన్నం అనిల్, గడ్డ మీద పవన్, మల్లిఖార్జున్, జిల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



**కోరుట్ల రూరల్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

కోరుట్ల మండలం నాగుల పేట గ్రామంలో అనారోగ్యంతో వ్యక్తి ఆత్మ హత్య చేసుకొన్నాడు. వివరాల్లోకి వెళితే నాగుల పేట గ్రామంలోని పడాల మోహన్ రెడ్డి (57) కొద్దిరోజులుగా మతిస్థిమితం సరిగా లేక పోవడం దానికి తోడు అనారోగ్యం తో బాధ పడుతున్నాడు. ఈ భాద భరించలేక మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో మోహన్ రెడ్డి ఉ రి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. మృతునికి భార్య, వివాహమైన కుమారుడు, కుమార్తె ఉన్నారని స్థానికులు తెలిపారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**జమ్మికుంట ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు గారి ఆధ్వర్యంలో జాతీయ పాతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంగిలే రామారావు గారు మాట్లాడుతూ.... నాడు స్వాతంత్ర్యం కోసం ఉద్యమిస్తే నేడు దేశాన్ని కాపాడుకోవడం కోసం ఉద్యమించే పరిస్థితి వచ్చింది. మత తత్వ, ప్రాంతీయ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అన్నారు. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము, పరమేష్, దేవేందర్, శివ సాయి రమేష్, కిరణ్ రవి కిషన్ రెడ్డి, ఐలయ్య వెంకన్న, భోగం సాయి గోపాల్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

# హైస్కూల్ విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పెన్నులు పంపిణీ చేసిన తంగెళ్ళపల్లి రమేష్



**ఎల్కతుర్తి ఆగస్టు 15 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77వ దినోత్సవ భారత స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ స్వతంత్రం కోసం అసూల బాసిన మహనీయులను స్మరించుకొని మహానీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరడం జరిగింది తంగళ్ళపల్లి రమేష్ పూర్వ విద్యార్థులు నేటి విద్యార్థులకు ప్లేట్స్, గ్లాసులు, పెన్నులు పంపిణీ చేశారు. రేతిక శ్రీజకు నగదు పురస్కారము అందజేశారు నేటి విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉన్నతమైన చదువులు చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కత్తుల రాజేశ్వరరావు, రావుల తిరుపతి, ఆడెపు శ్రీ వర్ధన్, స్కూల్ హెచ్ఎం శ్రీరామాంజనేయులు, ఉపాధ్యాయులు మంజీర్ ఆలీ, రమణారెడ్డి స్వప్న, సమత, హైమావతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేస్తం సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు ఆపన్నహస్తం



**ఎల్కతుర్తి ఆగస్టు 15 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నిరుపేదలకు నేస్తం సొసైటీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా, ఆపన్న హస్తం అందించారు. మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్ లో, పలువురు నిరుపేదలకు 50 కిలోల సన్న బియ్యం, నిత్యవసర వస్తువులను అందించారు. సందర్భంగా నేస్తం సొసైటీ అధ్యక్షులు గడల కుమార్ మాట్లాడుతూ%ా%. ఐదుగురుతో ప్రారంభమైన నేస్తం సొసైటీ ప్రస్తుతం 30 మందితో నడుస్తుంది,పేదలకు ఏదో రకంగా మంచి చేయాలని సదుద్దేశంతో, ఈ సంస్థను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మా సంస్థ నుండి పలువురి పేదవారిని ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భాషిక నాగరాజు, కార్యదర్శి చిధురాల మహేష్, కోశాధికారి అల్లి సతీష్, జాయింట్ సెక్రెటరీ కోటగిరి చిరంజీవి, సభ్యులు పల్ల బోయిన అశోక్, వల్లాల పరుశురాములు, సురేందర్, రాజిరెడ్డి, పున్నం, మల్లేష్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన : జువ్వాడి నర్సింగ్ రావు

కోరుట్ల ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ ఇన్ గేట్ దగ్గర గల జెండాను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు గారు మాట్లాడుతూ అనేక పోరాటాల వలన అనేక బలిదానాల వలన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టడానికి భారతదేశానికి స్వాతంత్ర్య%శీ% సాధించడానికి మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్. భగత్ సింగ్ .నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్. ఇలా ఎంతో మంది సమరయోధుల పోరాటం వలన స్వాతంత్రం సాధించుకున్నామని అన్నారు. మహాత్మాగాంధీ వారి ప్రాణాలకు సైతం తెగించి ఉప్పు సత్యాగ్రహం విదేశీ వస్తువుల బహిష్కరిచే కార్యక్రమాలతో బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడారు. ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వాతంత్రం ఆ సమరయోధుల త్యాగ ఫలితమే అని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నా కూడా కొన్ని విషయాలను మనం విడిచిపెట్టలేదు అని అన్నారు. ప్రపంచ దేశాలు అన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టుతుంటే మన దేశంలో మాత్రం కులాలను మతాలను విడదీసి రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. మనం తినే ఒక్కో మెతుకు ఎంతోమంది త్యాగ ఫలితం అని గుర్తు చేసుకోవాలని ఆగస్టు 15 జనవరి 26 వారినీ గుర్తు చేసుకోవడం కాదు మనం చేయాల్సిన పని మన దేశాన్ని అభివృద్ధి చేస్తూ ప్రపంచ దేశాల్లో ముందుకు తీసుకువెళ్లడమే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. అదే విధంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చింది కానీ మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరగలేకపోతున్నామని అన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు హత్యలు పెరిగిపోతున్నాయని శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ఆడపిల్లలను బయటికి పంపిస్తే ఇంటికి వచ్చేవరకు తల్లిదండ్రులు బిక్కుబిక్కు మంటున్నారని స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ఆడపిల్లలకు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుంటూ బ్రతుకుతున్నారని అన్నారు. మన దేశాన్ని మన రాష్ట్రాన్ని పాలిస్తున్న నాయకుల వలనే మహిళలకు ఈ దుస్థితి వస్తుందని అన్నారు. జాతీయస్థాయిలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ కులాలను మతాలను విడదీసి రాజకీయ%శీ% చేయడం తప్ప ఏమి లేదని అన్నారు. దేశాన్ని కార్పొరేటర్లకు దోచి పెట్టడంలో మోడీ బిజీ గా ఉన్నాడు అని దేశాన్ని అభివృద్ధి చేద్దాం యువతకు ఉద్యోగం అవకాశాలు సృష్టిద్దం అనే ఆలోచన దేశ ప్రధాని మోడీ లేదు అని ఎంత సేపు గుజరాతీలకు దోచిపెట్టడం తప్ప వేరే ఆలోచన లేదు అన్ని అన్నారు.. అదే విధంగా రాష్ట్రంలో రాష్ట్రంలో కల్వకుంట్ల అరాచక పాలన నడుస్తోంది అని రాబోవు రోజుల్లో



కాంగ్రెస్ పార్టీ ఈ కల్వకుంట్ల అరచాలకు స్వస్తి చెప్తుంది అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు జువ్వాడి కృష్ణారావు లు అన్నారు.. ఈ కార్యక్రమంలోపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ పట్టణ ఉపాధ్యక్షులు ఎం ఏ నయిం పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేంద్రమైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం మాజీ కౌన్సిలర్ ఖయ్యూమ్ ప్రధాన కార్యదర్శి తుపాకుల బాజన్న కార్యదర్శి మ్యాకల నర్సయ్య దండవేని వెంకట్ సహాయ కార్యదర్శులు ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పట్టన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత 13వ వార్డ్ కౌన్సిలర్ తిరుమల వసంత, పోతుగంటి మంగ, ముల్క ప్రమీల, పోతుగంటి వనజ, గడ్డల రజిత, బెల్లాల కావే,రి పోతుగంటి జ్యోతి, పల్కికొండ సువర్ణ, సుధవేని రవి, దేశవేణి వెంకట్, చిలువేరి విజయ్, ముజిబిత్ హమీద్ వాజిద్ షకీల్ నజ్జు కట్కమ్ దివాకర్ చిట్యాల అశోక్ బెల్లాల రెడ్డి, గంగాధారి శ్రీను, కోట గంగాధర్, గడేల అశోక్, జాగిలం భాస్కర్, గంగాధారి సతీష్, తోడేటి శంకర్, బర్ల మహేష్, తోడేటి శ్రావణ్, డాక్టర్ రమేష్, వాసం అజయ్, రాజు రియాజ్, కొత్తపెల్లి లక్ష్మి నర్సయ్య, మల్లయ్య, గడ్డం సాయి, లింబాద్రి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శాతవాహన యూపీఎస్ స్కూల్, జగిత్యాల లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు. అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు.



# జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బాల్నే నరేష్ గౌడ్ నియామకం





**జనగామ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బల్నే నరేష్ గౌడ్ ని నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బల్నే నరేష్ గౌడ్ మాట్లాడుతూ.... తన నియామకానికి సహకరించిన మాజీ టీపీసీసీ అధ్యక్షులు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, టీపీసీసీ మాజీ కార్యదర్శి ధర్మ సంతోష రెడ్డికి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డికి , జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజి కి, ఒబిసి సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లోకుంట్లా ప్రవీణ్ కి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్ కి, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట క్రాంతి కుమార్‌కి,జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ కి ,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డికి ,జనగామ టౌన్ అధ్యక్షులు ఎండీ మాజీద్ కి,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎం.డి యాసిన్, మండల కిసానసేల్ అధ్యక్షులు తోటపల్లి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, బడికే కిష్టస్వామి, కాముని శ్రీనివాస్, ఎం.డి. సర్వర్, బంద్రు సిద్దులు, దండబోయిన ధర్మేందర్, బిర్రు నర్సిములు, దన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ఎజెండగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల ప్రధాన కార్యదర్శి సలెంద్రి శ్రీనివాస్, జనగామ మండల ఉప అధ్యక్షులు గుజ్జుల మధు, వాట్నాల రామక్రిష్ణ, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ యాసారపు పరశురాములు పాల్గొన్నారు.

# మరణం లేని ప్రజల పాట 'గద్దర్' కవి హృదయం సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి

**జనగామ ఆగస్టు 15 (ప్రజామంటలు)**

జనగామ జిల్లా కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లిగ్రామంలో స్థానిక నవనిర్మాణ యూత్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు బొమ్మగాని భూపతి సభకు అధ్యక్షత వహించగా, కవి హృదయం సాహిత్య వేదిక జనగామ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు కవి గాయకులు పెట్లోజు సోమేశ్వరాచారి ముఖ్యఅతిథిగా హాజరై పీడిత ప్రజల పక్షాన నిలబడ్డ ప్రజల పాట గద్దర్ కు మరణం లేదన్నారు. గద్దర్ కు నివాళులర్పించడం అంటే ప్రజా సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగించి ప్రజా యుద్ధనౌక ఆశయాలను, ప్రజాస్వామిక తెలంగాణ అవసరాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలన్నారు. విశిష్ట అతిథులుగా జి.వై. గిరి ఫౌండేషన్ చైర్మన్ ప్రజా కళాకారుడు జి. కృష్ణ మాట్లాడుతూ.... గద్దర్ అనేక అంశాల మీద పాటలు రాసి పీడిత ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. జరసం అధ్యక్షులు అయిలా సోమనరసింహచారి మాట్లాడుతూ.... పరిస్థితులకు అనుగుణంగా తన భావజాలాన్ని మార్చుకున్న తత్వవేత్త గద్దర్ అన్నారు.ప్రజా కళాకారులు కళారత్న కడకంచి పాపయ్య, గుగ్గిళ్ళ నర్సయ్య మాట పాట అందరినీ ఆకట్టుకుంది, చిన్నవయసులో ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన నవనిర్మాణ యూత్ సభ్యులను ప్రతి ఒక్కరు అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మక్క పెల్లి సర్పంచ్



పుస్కూరి శోభారాణి సంపత్ రావు, ఎంపీటీసీ వాంకుడోత్ రామకోటి, గ్రామ ప్రజా ప్రతినిధులు,డప్పు రవి, ప్రజా కళాకారులు నక్క లింగన్ యాదవ్, ఓయూ జేఏసీ డాక్టర్ నరేందర్ పవర్, యూత్ సభ్యులు బొమ్మగాని భూపతి, పండుగ శ్రీకాంత్, నార్లపురం శివాజీ, జిట్టబోయిన కుమార్, జిట్టబోయిన యాకన్న యాట వెంకటేష్ నార్లపూరం నవీన్, పండుగ హరీష్, పావిరాల మహేష్, దయ్యాల యాకన్న, బొమ్మాగాని వరుణ్ రుద్రదేవ్, పండుగ అరవింద్, నక్క మురళి కృష్ణ, పండుగ శ్రవణ్ కుమార్, నార్లపురం శ్రావణ్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు




**ధర్మపురి ఆగస్టు 15 (ప్రజామంటలు)**

ధర్మపురి పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పలు కార్యాలయాలు, ప్రభుత్వ మరియు ప్రయివేటు సంస్థలు, పార్టీల పక్షాన సాంప్ర దాయానుసారం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జాతీయ గీతాలను ఆలపించారు. ధర్మపురి కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్ ప్రసాద్, మున్సిపాలిటీలో చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్ కృష్ణ చైతన్య, మండల ప్రజా పరిషత్ లో ఎంపీపీ చిట్టిబాబు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పాక్స్ లో శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్లో చైర్మన్ రాజేష్ కుమార్, పోలీసు స్టేషన్ లో సిఐ రమణ మూర్తి, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సిఐ ముత్యం, అటవీ కార్యాలయంలో శ్రీనివాస్, పీహెచ్ సిలో డాక్టర్ నవీన్, విద్యుత్ సబ్ స్టేషన్ లో, కనకయ్య, పశు వైద్యశాలలో డాక్టర్ రాజేందర్ రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏ డీ ఏ రాంచందర్, సిడిపివో మనెమ్మ, ఎంఆర్‌సిలో చెరుకు రాజన్న, ఐకేపీలో మండల సమాఖ్య అధ్యక్షులు శ్రీలత, ధర్మపురి, జైనా, తిమ్మాపూర్ పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నరేశ్, సత్యనారాయణ, మోడల్ స్కూల్ లో బుచ్చన్న, మైనారిటీ గురుకులంలో, వివిధ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగుర వేశారు. అలాగే డిగ్రీ, జూనియర్ కళాశాల, పలు విద్యా సంస్థలు, స్టేట్ బ్యాంకు, సహకార బ్యాంకు, పలు వాణిజ్య, కుల సంఘాలు, మండల టిడిపి, టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, ఎబి విపి పార్టీలు, ప్రెస్ క్లబ్, వివిధ యూనియన్ల అధ్వర్యంలో సంబంధిత బాధ్యులు జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థుల ప్రభాత ఫేరీలు, నిండి పోయిన రహదార్లు, వేష ధారణలు, నృత్యాలు విన్యాసాలు, ఉత్సాహ భరి తంగా, ఈ ఏటి పంద్రాగస్టు వేడుకలు కనిపించాయి.

# ఎల్కతుర్తిలో ఘనంగా 77 వ స్వాతంత్ర దిన వేడుకలు



**ఎల్కతుర్తి ఆగస్టు 15 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండలము జిలుగుల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో 77వ దినోత్సవం భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని హై స్కూల్ పిల్లలతో ఘనంగా పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ చల్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన మహానీయులను స్మరించుకొని, మహానీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరడం జరిగింది. జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి గ్రామ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్ గూటం జోగి రెడ్డి కత్తాల రాజేశ్వరరావు పంచాయితీ సెక్రటరీ అరుణ్ కుమార్, కారోబార్ హైమద్ పాషా, కెక్కెర్ల రాజు, మేడుదుల కుమార్, దండెము రమేష్, యూత్, యువత, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వారి జెండా పండుగ



**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

స్వతంత్ర దినోత్సవ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల వారి ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ వద్ద జండా వందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల అధ్యక్షులు వనపర్తి చంద్ర మోహన్, ట్రేసరర్ కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్, నాయకులు గంద్ర దిలీప్ రావ్, అల్లాడి ప్రవీణ్, అలిమిల్ల ఉషా కిరణ్, ఎక్కల్ దేవి సుధాకర్, పోల రఘునందన్, మండలోజు రవీందర్, డాక్టర్ గంద్ర అన్వేష్, పడాల నారాయణ గౌడ్, శ్రీ గద్దె నరేంద్ర, బండి మురళి, దండం రాజ్ స్వరాజ్, పొలాస రవీందర్, నల్ల గంగాధర్, పిడుగు గుణాకర్ రెడ్డి, కొమ్ముల జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి ఆటో యూనియన్ జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు లోకిని తిరుపతి



**ఎల్కతుర్తి ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండలంలో బస్టాండ్ కూడలి వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ ఆటో ఓనర్స్ అందరి ఆధ్వర్యంలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఇందులో సీనియర్ నాయకులు గొల్లె మహేందర్, వెంకటేష్ యాదవ్, శేషగిరి, గోనెల దేవరాజు, వెల్తూరి స్వామి, లోకిని సూరయ్య, ఎల్కతుర్తి బిఆర్ఎస్ అధ్యక్షులు జంగం రాజు, అంబాల మహేష్, చేరాలు, కళ్లెపు రాము, కొత్తకొండ విష్ణు, ఆటో యూనియన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



గద్దర్ వేషధారణలో చిన్నారి ఆకుల మన్విత సాన్వి

# బిజెపి మోడీ విధానాలతో ప్రమాద అంచుల్లో భారత్ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి



**జనగామ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల భారత్ ప్రమాద అంచుల్లో ఇరుకుందని మాజీ శాసనసభ్యులు, జనగామ జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కార్యదర్శి రాజారెడ్డి ఎగరవేసిన అనంతరం మాట్లాడుతూ..... విదేశీ సామ్రాజ్యవాదులతో పోరాడి సాధించుకున్న స్వాతంత్రాన్ని ఈనాడు బిజెపి మోడీ ఆధ్వర్యంలో భారతదేశాన్ని అధోగతి పాలు చేస్తూ మతాల పేరుతో విభజిస్తూ ప్రమాద అంచుల్లోకి నెట్టు వేస్తున్నారని, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ తన అనుయాయులకు అంటగడుతున్నారని, రైతుల భూములు లాక్కోవడానికి మూడు చట్టాలు తేవడం అలాగే కార్మికుల శ్రమలు దోచుకోవడానికి 44 చట్టాల

స్థానంలో నాలుగు కోడ్స్ గా తేవడం ఇది ప్రజా వ్యతిరేక చర్యలకు నిదర్శనమని రాజారెడ్డి అన్నారు. ఈ పరిస్థితుల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం,అలాగే వామపక్ష ప్రజాతంత్ర, లౌకికవాద శక్తుల్ని ఐక్యం చేయడం, మత సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రజలందరి తక్షణ కర్తవ్యం గా శపథం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఆకుల శ్రీనివాస్, ఆది సాయన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, సిపిఐ పట్టణ నాయకులు మోటే శ్రీశైలం, చామకూర యాకూబ్, భూమళ్ళ ఐలయ్య జాయ యాదగిరి, తిప్పర బోయిన సిద్ధులు, బుడిగ వీరస్వామి, గొలనుకొండ నాగరాజు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జనగామ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జనగామ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జనగామ ధర్మకంచ మినీ స్టేడియంలో జాతీయ పతాకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ చైర్మన్ ఎర్రబెల్లి దయాకర్ రావు ఎగురవేశారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు.

## ఆగస్టు 15 సందర్భంగా వికలాంగులకు బస్ పాసులు పంపిణీ చేసిన హుజురాబాద్ డిపో మేనేజర్ అర్పిత



ఎల్కతుర్తి ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

ఎల్కతుర్తి మండలంలోని కోతుల నడుమ గ్రామంలో వికలాంగుల పాసులను పంపిణీ చేసిన హుజురాబాద్ డిపో మేనేజర్ పి. అర్పిత ఈరోజు కోతులు నడుమ గ్రామంలో సర్పంచ్ రజిత దేవేందర్ రావు మరియు ఉపసర్పంచ్ తిరుపతి రజని ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలందరూ మరియు వికలాంగులు అందరూ కూడా గ్రామపంచాయతీ ఆవరణలో వికలాంగుల పాసుల పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిపో మేనేజర్ పి. అర్పిత పాల్గొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సంబంధించిన సంక్షేమ పథకములు ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి బస్సు పాసుల యొక్క వివరములు మరియు వివాహ ది శుభకార్యములకు సంబంధించినబస్సుల యొక్క బుకింగ్ గురించి ప్రజలందరికీ మరియు వికలాంగులకు డిపో మేనేజర్ క్షుణ్ణంగా అందరికీ తెలియజేశారు. ఇందులో విలేజ్ బస్సు ఆఫీసర్ మీకు మీ గ్రామానికి సంబంధించిన బస్సు పాసులు మరియు వివాహాది శుభకార్యములకు సంబంధించినటువంటి బస్సుల బుకింగ్ మరియు విహారయాత్రలకు సంబంధించినటువంటి బస్సుల బుకింగ్ కు సంబంధించిన ఏ సమాచారం అయినా మా యొక్క విలేజ్ బస్ ఆఫీసర్ మీకు అందుబాటులో ఉండి మీకు సేవలను కొనసాగిస్తారని తెలియజేయడం జరిగింది. ఇందులో గ్రామ ప్రజలు, వికలాంగులు, ఆర్టీసీ సిబ్బంది, విలేజ్ బస్సు ఆఫీసర్ మహమ్మద్ యాకుబ్ పాషా, ఆర్ది రెడ్డి గ్రామ కో ఆప్షన్ నెంబర్ అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి అందరూ పాటుపడాలి : జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్రదినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... స్వాతంత్ర సమరయోధుల సుదీర్ఘ పోరాటం మూలంగానే దేశానికి స్వాతంత్రం సాధించుకొని నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని స్వాతంత్ర దినోత్సవం రోజు వారి సేవలను గుర్తు చేసుకోవడం అందరి బాధ్యత అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తితో జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేసి జిల్లాలోని ప్రజల అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని అన్నారు. దేశం అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు టీఎస్ దివాకర కలెక్టర్ కార్యాలయ ఏవో ఎం హనుమంతరావు, జిల్లా అధికారులు ముఖ్య ప్రణాళిక అధికారి, పూర్ణచంద్రరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి కె. చందన్ కుమార్, కలెక్టర్ కార్యాలయ సూపర్ ఇండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల కల్చరల్ ప్రోగ్రామ్స్



సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

పద్మారావునగర్ లోని యూరో కిడ్స్ స్కూల్ లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ థామస్ ఉదయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. ఈసందర్భంగా చిన్నారి విద్యార్థులు ప్రదర్శించిన పలు కల్చరల్ ప్రొగ్రామ్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా చెన్నై నుంచి వచ్చిన ఎస్.మధుమతి దంపతులు హాజరయ్యారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్తార్ విద్యావతి, టీచర్లు నవ్యత, రేణుక, వసుధ, నీరజ, ఆయేషా, శ్రీవాణి, సుజి, పద్మ, ఫర్జానా, సోని ఖాన్స, ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.



తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామంలో రెయిన్బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. పాల్గొన్న గ్రామ సర్పంచ్ వీరేందర్, ఉపసర్పంచ్ అరుణ, ఉపాధ్యక్షుడు భోగం అనూప్, సభ్యులు హరిప్రసాద్, అక్తర్, రాజేందర్, ప్రసాద్, పలుచని హరి, రవీందర్, రాజకుమార్, గ్రామస్తులు

## జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశ సేవకు పునరంకితం కావాలి : జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

జిల్లా పోలీస్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎస్పీ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సిబ్బంది, ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 77వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ ప్రభాకర్ రావు,డిఎస్పి లు వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, రవీంద్ర కుమార్, రఘు చందర్, ఏ.ఓ. అమర్నాథ్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, రామకృష్ణ, జానీ మియా, వేణు, మరియు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన మిమిక్రీ కార్యక్రమం



ధర్మపురి ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

నక్కలపేట గ్రామంలోని ఎస్ఎస్ మోడల్ స్కూల్ లో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పాఠశాల గుండి ప్రేమ్ కుమార్ గారి మిమిక్రీ ప్రోగ్రాం విద్యార్థులు విద్యార్థులను అలరించినది. పాఠశాలలో పతాకావిష్కరణ అనంతరం ప్రేమ్ కుమార్ 1786 వ మిమిక్రీ ప్రదర్శన గ్రామస్తులను అలరించినది ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మరియు పాఠశాల యాజమాన్యం ప్రేమ్ కుమార్ ని సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ మొగిలి శేఖర్, ఎంపీటీసీ ముఖ్య అమ్మాయి, ఉపసర్పంచ్ రాజవ్వ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



6వ వార్డు కౌన్సిలర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి తండ్రి మరణించగా పూలమాలవేసి నివాళు లర్పించిన టిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి సోమిరెడ్డి.

## శతాధిక వృద్ధుని మృతి, పరామర్శ



జనగామ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

వడ్లకొండ పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి తండ్రి, జనగామ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ వంగాల కళ్యాణి మామ వంగాల యాకూబ్ రెడ్డి (101) పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కెపిఆర్ఐటి విద్యాసంస్థల వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి. టిపిసిసి అధికార ప్రతినిధి సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, ఉడత రవి యాదవ్, చరాబుడి దయాకర్ రెడ్డి, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, కదారు ప్రవీణ్, దాసరి క్రాంతి, అర్షద్ రహమాన్, అజయ్, బక్క ప్రవర్ధన్, అరవింద్ గౌడ్.



విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను 77 వ, స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి , గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న డిపిఆర్వో పసునూరి రాజేంద్రప్రసాద్.

## జనగామ చౌరస్తాలో శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



జనగామ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

జనగామ జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో విశ్వకర్మ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబచారి ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 37వ జయంతి సందర్భంగా ఘన నివాళులు. ఈ కార్యక్రమంలో తొలుత అధ్యక్షులు సాంబచారి శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మ బలిదానం కారణంగా ఏర్పడ్డ ఈ తెలంగాణ ఎప్పటికీ వారి త్యాగాన్ని మరువద్దని అన్నారు. జనగామ చౌరస్తాలో శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీకాంత్ చారి జయంతి, వర్ధంతులను ప్రభుత్వా లాంచనాలతో ప్రతి ఏటా జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, కోశాధికారి సాతెల్లి రాజు, యూత్ అధ్యక్షులు సరబోజు రాజు, మహిళ అధ్యక్షురాలు గంగాభవాని, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, సహాయ కార్యదర్శి సుత్తోజు వీరాచారి, అలాగే సభ్యులు ముమ్మాడి గణేష్, కాసోజు సంతోష్, మడిపోజు రాములు, సిద్దోజు రమేష్ బండ్ల మల్లేష్, మందోజు నర్సింహచారి పాల్గొన్నారు.

## పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసిన చంద్రగిరి బంగారాం ట్రస్ట్



జనగామ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

77వ స్వాతంత్ర దినోత్సవం జనగామ జిల్లా పెంబర్తి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ 15 వేలు ద్వితీయ 10 వేలు తృతీయ ఇద్దరికి 4 వేల చొప్పున విద్యార్థులకు చంద్రగిరి బంగారం ట్రస్టు, అయిలా ఆచారి స్మారక ప్రతిభ పురస్కారాల ద్వారా నగదు పారితోషకాల్ని అందజేశారు. ప్రధానోపాధ్యాయులు అర్జున్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి చంద్రగిరి బంగారాం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సి హెచ్. రాజమౌళి మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు చేయూతనివ్వడమే తమ ట్రస్ట్ లక్ష్యం అని ఉద్ఘాటించారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించి దేశభక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో చంద్రగిరి బంగారం ట్రస్ట్ కార్యదర్శి ఇంజనీర్ శ్రీనివాన్, సర్పంచ్ అంబాల ఆంజనేయులు,విద్యా కమిటీ చైర్మన్ అంబాల శంకర్, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహాచారి, వార్డు సభ్యులు ఆకుల శ్రీలత, సంకటి భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా మెడికల్ కాలేజీలోఇండిపెండెన్స్ డే వేడుకలు



సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

ఉస్మానియా మెడికల్ కాలేజీలో 77వ ఇండిపెండెన్స్ డే వేడుకల సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... ఎందరో త్యాగదనుల పోరాటం ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని, వారి ఆశయాల సాధన కొరకు వైద్య విద్యార్థులకు కృషి చేయాలని అన్నారు. ఉస్మానియా మెడికల్ కళాశాలకు ఎంతో మంచి ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు వైద్య రంగంలో పరిశోధనలు సాధించి ఉస్మానియా కళాశాలను రాష్ట్రస్థాయిలో ముందుండేలా చూడాలన్నారు. నేత్రదానాలను ప్రోత్సహించిన ఉస్మానియా ఫోరెన్సిక్ విభాగం హెచ్ఓడి డాక్టర్ అభిజిత్ బృందాన్ని అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓఎంసీ కేర్స్ విద్యార్థులు ఆలపించిన గాయాలు నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టకీరుద్దీన్, డాక్టర్ కిరణ్మయి, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, ఏడి అశోక్ కుమార్, ఎంపీ హెచ్ఈఓ వేణుగోపాల్, గౌడ్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం 2 లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తరిగొప్పుల ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

మండల కేంద్రంలోని బొత్తలపర్రే గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య కమల రవి అధ్యక్షతన గ్రామంలోనే గ్రామపంచాయతీ, ప్రాథమిక పాఠశాల, మరియు అంగన్వాడీ కేంద్రం 2, లో జాతీయ జెండా 77వ స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు భారతదేశాన్ని బ్రిటిష్ వారు పాలించినరు. కానీ ఇప్పుడు అది భారత ఫ్యూడల్ ఫాసిస్టులచే పాలించ బడుతుంది. భారతదేశం ఎన్నికల నిరంకుశత్వం. పౌరులందరినీ గౌరవంగా చూడటమే నిజమైన స్వేచ్ఛ. అవినీతిపరులైన రాజకీయ నాయకులు %ఁ% భూస్వాముల నియంత్రణ నుండి విముక్తి పొందినప్పుడు, మతపరమైన ఫాసిస్టుల నుండి విముక్తి వచ్చిందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవ్ సింగ్, కార్యదర్శి మాధవి, వార్డ్ మెంబర్ భుక్య నీలమ్మ, మాలి రామ్, భాయ్ భజన్ జరుపుల సునీత, జుమ్ లాల్, భుక్య గోలు నాయక్, గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారాస తెలంగాణ భవనంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చీటీ వెంకట్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆఫీస్ లో జాతీయ జెండా ఆవిష్కరణ



సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

పార్శీగుట్ట లోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్, నాయకులు డప్పు మల్లికార్జున్, శామ్యూల్, విజయ్, కొమ్ము శేఖర్, భూషపాక నర్సింహా, రాజు, శ్రీకిషన్, జేపీ లత, అజిత్ సింగ్, సీతారామ్, రేణుక, మల్లేశ్, మురళీధర్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలి...

ఏటా స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నా..గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నా దేశం గురించి నేతలు ఆలోచిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే నానాటికి తీసికట్టు నాగం భొట్లు అన్న చందంగా పరిస్థితిత తాయరవుతోంది. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మువన్నెల జెండా రెపరెపలాడింది. ఆకాశాన్ని ముద్దాడుతుందా అన్న రీతిలో త్రివర్ణ పతకాలు ఎగురవేశారు. ప్రజలంతా తమవంతుగా దేశభక్తిని చాటారు. నేతలు కూడా జెండాలు ఆవిష్కరించారు. ఊరూవాడా త్రివర్ణపతాకం ఎగిరింది. ప్రజలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొని ఐక్యతను చాటారు. మనమంతా ఒక్కటే అని చాటారు. ఇదే సందర్భంలో మనం మనదేశ పురోగతిపై మననం చేసు కోవాలి. నేతలంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నాలు ఎందుకో చెప్పాలి. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటిగా ఉందన్న కితాబులతో ఉప్పొంగి పోకుండా క్షేత్రస్థాయి పరిశీలనలతో ప్రజల సమస్య లను పరిష్కరించే సత్తా చూపాల్సిన బాధ్యత పాలకులదే. అప్పుడే మన మనుగడకు అర్థం కలుగుతుంది. మన దేశంలో స్టార్టప్ కంపెనీలు మంచి విజయం సాధిస్తున్నా.. యూనికార్న్ కంపెనీల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా..ఉపాధి, ఉద్యోగ రంగాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇది దేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్యగా చూడాలి. మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి స్టార్టప్ కంపెనీలు దోహదపడు తున్నాయని చెప్పుకుంటున్నా..ఉద్యోగ కల్పన మాత్రం కానరావడం లేదు. మనం సాధిస్తున్న అభివృద్ధి ఖచ్చితంగా పేదలకు చేరాలి. అప్పుడే మనం అభివృద్ధి సాధించినట్లు చెప్పుకోవాలి. దీర్ఘకాలంలో ఉపయోగ పడేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి. విధాన నిర్ణయాలు అమలు చేయాలి. ఆర్థిక విజయం ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉండాలి. దేశాన్ని,రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చిత్తశుద్ధి కావాలి. నాయకుల్లో పరివర్తన రావాలి. గంభీరమైన ఉపన్యాసాలు కాకుండా చిత్తశుద్ధితో పనిచేసే సంకల్పం కావాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలిగేలా పనిచేస్తామన్న సంకల్పం రావాలి. ఇన్నేళ్లయినా సామాన్యుల బతుకులు బాగుపడడం లేదు. నాయకులు అభివృద్ధి చెందుతున్నారు. అధికారం అనుభవిస్తున్నారు. కానీ ప్రజల బతుకులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. ఈ పరిస్థితి మారాలంటే నాయకుల్లో మార్పు రావాలి. వారి ఆలోచనా ధోరని మారాలి. తామంతా దేశ సేవకోసం అధికారం చేపడు తున్నామన్న ప్రతిజ్ఞ చేసుకోవాలి. ఎందుకంటే నెహ్రూ నుంచి నేటి వరకు మన స్వతంత్ర భారతావనిలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఇప్పటికీ ఎదురవుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఉగ్రవాదం, నిరుద్యోగం, మాదకద్రవ్యాల వాడకం పెచ్చుమీరాయి. ఉగ్రవాదులు విదేశీ గడ్డపై నుంచి సవాళ్లు విసురు తున్నారు. దేశ విభజనతో ప్రత్యేక దేశంగా ఏర్పడ్డ పాకిస్తాన్ తన కుత్సిత బుద్ధితే తన దేశంలో ఉగ్రవాద ఫ్యాక్టరీని పెట్టి సవాళ్లు విసరుతోంది. దీంతో ఎంతమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. సరిహద్దుల రక్షణలో జవాన్లు అమరులవుతున్నారు. ఈ సవాళ్లను అధిగమించేలా ప్రజలను చైతన్యం చేసేలా పాలకులు సంకల్పం తీసుకోవాలి. ప్రధానంగా రాజకీయ అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా గుర్తించాలి. పాలకులు ప్రజాస్వామ్యాన్ని ప్రైవేట్ వ్యాపారంగా చూడరాదు. ఇడి కేసులంటే వేధింపులుగా చూపుతూ తమ డొల్లతనాన్ని చాటుకుంటున్నారు. విచారణలను రాజకీయ కక్షలుగా చూపుతున్నారు. నీతులు వల్లించే నేతలంతా అవినీతికి కొమ్ముకాశారు. ఆకలి, దరిద్రం, మందుల కొరత, ఆహారధాన్యాల ధరలు, ప్రజలను పట్టిపీడిస్తున్నా పట్టించు కోకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయాలు నడుపుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసలైన శక్తిసామర్థ్యాలను గుర్తించడంలో ప్రపంచానికి భారత్ తోడ్పాటును అందించి సత్తా చాటుతున్న వేళ దేశంలో ఉన్న సమస్యలను గుర్తించాలి. అణగారిన వర్గాలు, పేదలు, అవసరాల్లో ఉన్నవారి పట్ల దయార్ద్ర హృదయంతో ముందుకు సాగాల్సి ఉంది. ఈ దేశ సంపద ఏ కొందరిదో కాకుండా..అందరిదీ అన్న సంకల్పం చాటాలి. ఆర్థిక సంస్కరణలతోపాటు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలతో దేశం ముందడుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకుల అవి ఏ మేరకు ప్రజలకు మేలు చేస్తున్నాయో విశ్లేషంచుకోవాల్సి ఉంది. సమున్నతంగా ఎదుగు తున్న నూతన భారత్‌ను ప్రపంచం కీర్తిస్తోంది. దీనిని కాదనలేం. కానీ ఇదే సందర్భంలో దేశాన్ని పట్టి పీడుస్తున్న అనేకానేక సమస్యల పై పోరాటంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. పేదరికం, నిరక్షరాస్యత తాండవిస్తున్నది. ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోంది... దినదిన ప్రవర్ధమానమ వుతోంది... అని ప్రకటించుకోవడం కాదు..ప్రజలు ఏ మేరకు దానిని పొందగలుగుతున్నారన్నదే ముఖ్యం. దేశ భద్రత, ప్రగతి, సౌభాగ్యం కోసం ప్రజలు సర్వశక్తులూ ధారపోస్తున్నారు. అయితే ప్రాంతీయ అసమానతలను తగ్గించడంతోపాటు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాలకులు తీసుకుంటున్న చర్యలు అంతగా ప్రతిఫలించడం లేదు. పెరిగిన ధరలు సామాన్యులను, మధ్యతరగతి ప్రజల ను సొంతింటి కలకు దూరం చేస్తోంది.మనం స్వేచ్ఛగా జీవించేందుకు ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారు. వారిని స్మరించుకోవాల్సిన సందర్భం ఇది. వారి త్యాగాలను కేవలం కొందరే అనుభవిం చడం అభివృద్ధి కాదు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

# కష్టాలకు పరమార్థం...

ఒకరోజు ఎనిమిదవ తరగతి విజ్ఞాన శాస్త్రం తరగతి లో టీచర్ వచ్చి బల్లపై ఒక సీతాకోక చిలుక యొక్క గుడ్డు వుంచి " కొద్ది నిమిషాల్లో ఈ గుడ్డును పగల కొట్టుకుని బయటకు వస్తుంది. ఈ అంశాన్ని మీరు ఎంతో సూక్ష్మ దృష్టితో పరిశీలించాలి. అయితే ఎవ్వరూ కూడా ఈ ప్రక్రియలో కలుగ జెసుకోవద్దు. ఎంతో సహజంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ఎన్నో విలువైన విషయాలు మనం నేర్చుకోవచ్చు" అని చెప్పి వెళ్ళిపోయారు.

విద్యార్థులందరూ ఆ టేబుల్ చుట్టూ చేరి ఎంతో ఆసక్తితో ఆ చిన్న గుడ్డు వంక చూడసాగారు. కొద్ది నిమిషాల తర్వాత ఆ గుడ్డు పై పగుళ్ళు ఏర్పడి అందులో నుండి ఒక చిన్న జీవి బయటకు వచ్చేందుకు విశ్వ ప్రయత్నం చేయసాగింది.

అది బయటకు వచ్చేందుకు సర్వ శక్తులూ ఒడ్డసాగింది. తన శరీరాన్ని బయటకు తీసుకువచ్చే ఆ ప్రయత్నంలో చిన్నగా శబ్దాలు చేస్తోంది. ఆ శబ్దాలు విన్నవారికి ఆ చిన్న జీవి పడుతున్న కష్టం అర్థమై కళ్ళు చెమర్చాయి.

కొంత సేపయ్యాక దాని శరీరంలో సగం మాత్రమే గుడ్డు బయటకు వచ్చింది. మిగతా శరీరం బయటకు తెచ్చేందుకు అదే పడే కష్టం వర్ణించడానికి ఎవ్వరికీ మాటలు చాలడం లేదు.

దానిని అలాగే వదిలేస్తే ఆ బాధకు ఓర్వలేక అది చచ్చిపోతుందనిపించింది అక్కడ వున్న విద్యార్థులకు.

అందఋూ ఎలాగైనా ఆ చిన్న జీవి పడే కష్టానికి తమ వంతు సాయం చేయాలనుకున్నారు. ఒక విద్యార్థి ధైర్యం చేసి ముందుకు వచ్చి నెమ్మదిగా ఆ గుడ్డు పగుళ్ళ మధ్య గోళ్ళను వుంచి రెండు భాగాల మధ్య దూరం పెంచాడు. అంతటితో ఆ గుడ్డు రెండు భాగాలుగా విడిపోయింది. అందులో నుండి సీతాకోకచిలుక సురక్షితంగా బయటపడింది. అయితే అందరూ ఊహించని మరొక ఘటన అక్కడ జరిగింది. గుడ్డులో నుండి సురక్షితంగా బయటపడ్డ సీతాకోకచిలుక వెంటనే గిల గిల కొట్టుకొని ప్రాణాలు వదిలేసింది. దానితో విధ్యార్థులందరికీ ఎంతో ఆశ్చర్యం కలిగింది. ఆ సీతాకోకచిలుక ఎలా చనిపోయిందో, అందుకు గల కారణాలేమిటో ఎంత ఆలోచించిన వారికి అంతుపట్టలేదు.

అప్పుడే క్లాసులోకి ప్రవేశించిన టీచర్ అసలు విషయం తెలుసుకొని



విద్యార్థులకు ఇలా చెప్పారు.

గుడ్డు నుండి బయటకు రావడానికి ఆ చిన్న సీతాకోకచిలుక చేసే పోరాటం నిజానికి దాని రెక్కలను అభివృద్ధి చేయడంలో మరియు బలోపేతం చేయడంలో సహాయపడుతుందనేది ప్రకృతి నియమం. సీతాకోకచిలుకకు సహాయం

చేయడం ద్వారా మీరు సీతాకోకచిలుకను దాని పోరాటం నుండి దూరం చేసారు కాబట్టే సీతాకోకచిలుక మరణించింది. ఆ గుడ్డు నుండి బయటపడేందుకు ఆ చిన్న సీతాకోకచిలుక చేసిన ఒంటరి పోరాటమే దానికి శ్రీరామరక్ష.

అది పుట్టినప్పుడే ఎంతగా కష్టపడితే దానికి అంత మంచి శక్తి ఒనగూడుతుంది. అదే విధంగా మనకూ కష్టాలు అనేవి మనల్ని మానసికంగా, శారీరకంగా ధృఢపరచేందుకే ప్రకృతి ఇస్తుంది. కష్టాలు, సమస్యలు వచ్చినప్పుడు అధైర్య పడిపోకుండా ధైర్యంగా వాటికి ఎదురొడ్డి నిలబడితే అవే తోకముడుచుకొని పారిపోతాయి. వాటికి ఎంత భయపడితే మనం అంతగా కృంగిపోతాము. కాబట్టి కష్టాలను, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధం అవ్వండి. ఆసీతాకోక చిలుకలా సమస్యలు, కష్టాలు అనే ఆ చిన్న , ఇరుకైన గుడ్డు నుండి ధైర్యంగా పోరాడుతూ సురక్షితంగా, బయటపడి జీవిత పోరాటంలో విజేతగా నిలవండి""

సి. హెచ్.ప్రతాప్ - హైదరాబాద్

# పుంభావ సరస్వతి వానమామలై...

## ఆగస్టు 16... వానమామలై వరదాచార్యులు జయంతి



తెలుగుదేశం ఆధునికపు కవితా పోకడలకు అలవాటు పడిన కాలమది. భావకవిత్వం, అభ్యుదయ కవిత్వం, వచనకవిత్వం లాంటి ఎన్నో నూతన సాహిత్య ప్రయోగాలాతో వర్ధిల్లుతున్న కాలంలో, ప్రాచీన కవితారీతులతో ప్రజలను మెప్పించిన కవి వానమామలై. అమూల్య సాహిత్య సంపదను తెలుగువారి కందించిన అద్వితీయ కవితా విశారదుడు, వాగీశ్వరీ మంత్ర సిద్ధిని పొందిన మహనీయుడు పుంభావ సరస్వతి వానమామలై వరదాచార్య. ఒక మహాకవి పోతన చరిత్రను మరోకవి గ్రంథస్థం చేయడం విశేషమే మరి.

వానమామలై (1914-1984), 1914 ఆగస్టు 16న వరంగల్ జిల్లా మడికొండ గ్రామంలో వైఖానస బ్రాహ్మణుల పండిత కుటుంబంలో జన్మించారు. రైతు కుటుంబములో జన్మించిన వరదాచార్యులు ఏడవ తరగతి వరకు మాత్రమే చదివి ఎల్... సంస్కృతాంధ్ర సాహిత్యం, తార్కికం,వేదాంతం, వ్యాకరణాలను అభ్యసించారు. సంస్కృతం, తెలుగు, ఉర్దూ, హిందీ, ద్రవిడం, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో పట్టు సాధించారు. హరికథాగానంలో ప్రావీణ్యతను సంతరించు కున్నారు. ఈయన అన్నలైన వానమామలై వేంకటాచార్యులు, వానమామలై లక్ష్మణాచార్యులు, వానమామలై జగన్నాథా చార్యులు కూడా సాహిత్యకారులే. కాళోజీ, పల్లా దుర్గయ్య, ఆచార్య బిరుదురాజు రామరాజు వంటి సాహితీ దిగ్గజాలు మడికొండకే చెందిన వారేకాక, ఆయన ఆత్మీయులు కూడా. ఆయన సహజ పాండిత్యాన్ని గుర్తించిన అప్పటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా నిజామాబాద్ జిల్లా దోమకొండ జనతా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకుడిగా నియమించారు. తర్వాత ఆంధ్ర సారస్వత పరిషత్తునుండి విశారద పట్టా పుచ్చుకున్నారు. విశారద పూర్తయ్యాక చెన్నూర్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యి 13 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పనిచేసి 1972లో పదవీ విరమణ చేశారు. చెన్నూరులో వేదపాఠశాల నెలకొల్పారు. 1972లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పి.వి.నరసింహారావు శాసనమండలికి నామినేట్ చేయగా 1978 వరకు శాసనమండలి సభ్యుడిగా కొనసాగారు. 1968లో పోతన చరిత్రము గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డు, 1971లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ విశిష్ట సభ్యత్వము, 1973లో కరీంనగర్ జిల్లా కోరుట్లలో భారతీ సాహిత్య సమితి వారిచే గండపెండేరం, స్వర్ణ కంకణం, రాత్నాభిషేకం,1976లో సంపూర్ణానంద సంస్కృత విశ్వ విద్యాలయం, వారణాసి వారిచే డి.లిట్ వాచస్పతి గౌరవ పట్టా పొందారు.

అభినవ కాళిదాసు, మహాకవి శిరోమణి, ఆంధ్ర కవిత ఉత్ప్రేక్ష చక్రవర్తి, అభినవ పోతన, ఆంధ్ర కవివతంస, మధురకవి, కవి కోకిల, కవిశిరో వతంస తదితర బిరుదాంచితులైనారు. తెలంగాణ ప్రజలను జాగృతం చేసేందుకు హైదరాబాద్ రాజ్యంలో (తెలంగాణ) నిజాం నియంతృత్వ పాలనను వర్ణిస్తూ అనేక పాటలు, పద్యాలు రాశారు. పౌరాణికుడిగా ప్రదర్శనలు ఇచ్చారు. హరికథలు, పురాణాలు చెప్పారు.

''పోతన చరిత్రము'' వ్రాసి ''అభినవ పోతన''గా వాసికెక్కిన వానమామలై తెలంగాణా కవులలో అగ్రగణ్యుడు, అపూర్వ సాహితీ దురంధరుడు.... దాశరథి కృష్ణమాచార్యులకు అతి సన్నిహితులు, ఆచార్య సి. నారాయణరెడ్డికి అత్యంత ఆప్తుడు, ఎన్నో గేయకృతులు, వ్యాసాలు, నాటకాలు, బుఱ్ఱకథలు ఎన్ని వ్రాసినా.. తెలుగు సాహిత్యంలో ఆయనకు సుస్థిర స్థానాన్ని సముపార్జించి పెట్టింది "పోతన చరిత్రము". మహాభాగవత కర్త మహాకవి బమ్మెర పోతన్న జీవిత విశేషాలను అద్వితీయ ప్రబంధంగా అందించిన ఘనత మన వరదన్నదే.

అలా తెలుగు రచయితల సంఘం ఆయనకు "అభినవ పోతన" బిరుదునిచ్చి సత్కరించింది.

ఆయన వరదన్న పుట్టి పెరిగింది మడికొండలోనే అయినా స్థిరపడింది తాత ముత్తాతల ఊరైన చెన్నూరు లోనే. 'వరదన్నకు చిన్ననాటనే బాల్యగురువైన కాళోజీ రంగారావు శ్రీరామ తారక మంత్రోపదేశం గావించారు. మంథెనవాసి మేనమామ తిరువరంగం గోపాలాచార్యులు వాగీశ్వరి మంత్రోపదేశం చేయగా, ఖాజీపేట సమీపంలోగల మెట్టుగుట్టపై ఎనభైరోజులు కఠోరదీక్షతో ఉపాసించి వాణీ కటాక్ష వరసిద్ధిని పొందినట్లు చెపుతారు.

ఇతని శతజయంతి ఉత్సవాలు 18-8-2011 నుండి 18-8-2012 వరకు జరిగాయి. ఈ సందర్భంగా అనేక సభలు సమావేశాలు నిర్వహిఒచారు. ఈ సందర్భంగా చెన్నూర్ లోని జగన్నాథ ఆలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పారు. క్షయవ్యాధి పీడితుడై, ఊపిరి తిత్తులకు పది సార్లు శస్త్రచికిత్సతో ఒక ఊపిరితిత్తి తోనే కడదాకా జీవించి,1984, అక్టోబరు 30నఈ లోకాన్ని వీడి వెళ్ళారు.


రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

# రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది..

భారతదేశం సువిశాలమైన భూభాగం కలిగి ఉన్న వ్యవసాయ ఆధారిత దేశం. ఇక్కడి జనాభా సుమారు 70శాతం వరకు వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపైనే జీవనం సాగిస్తున్నది. ఈ దేశంలోని అన్నదాతలు 80శాతానికిపైగా సన్న, చిన్నకారు రైతులే. వీరి సేధ్యపు నేల ఐదుఎకరాల లోపే ఉంటుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జూన్-జులై నెలల్లోనే రైతులు సాగుకు పూనుకుంటారు. వ్యవసాయంలో దిగుబడులు అధికంగా రావడానికి ప్రధానంగా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కీలకపాత్ర వహిస్తాయి. శాస్త్ర సాంకేతికంగా వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుల వలన నూతన వంగడాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తయారీలోకి వచ్చాయి. వీటిని ఉత్పత్తి చేయడంలో ప్రయివేటు సంస్థలు ప్రవేశించాక ధనార్జనే ధ్యేయంగా మారింది. రాష్ట్రంలో దేశంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ఈ వ్యాపార సంస్థలు, నకిలీ(కల్తీ) విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తయారు చేసి ఈ సీజన్‌లో అమ్ముకుంటూ ఆరుగాలం కష్టం చేసే అన్నదాతల నోట మట్టికొడుతున్నాయి. ఫలితంగా అధిక దిగుబడి కాదు కదా! పెట్టిన పెట్టుబడి రాకపోగా రేయింబవళ్లు కుటుంబం మొత్తం చేసిన శ్రమంతా "బూడిదలో పోసిన పన్నీరుగా" మారుతున్నది. దీనికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం. చట్టాల్లోని లొసుగులను ఆధారంగా చేసుకొని ఈ నకిలీ దందా కొనసాగుతుంది. నియంత్రించే యంత్రాంగ కొరతకు తోడు లంచాలు, బెదిరింపులు, రాజకీయ ఒత్తిళ్ల మూలంగా కల్తీ వ్యాపారం "మూడు పువ్వులు ముప్పై ఆరు కాయలుగా" కొనసాగుతున్నది. ఇలా ప్రతీ ఏటా కల్తీ కంపెనీల కబంధహస్తాల్లో చిక్కి అన్నదాతలు నష్టపోయి ఆత్మహత్యల పాలవుతున్నారు. ప్రభుత్వాలు మాత్రం కేవలం ఆర్భాటపు ప్రకటనలతో కాలం వెల్లదీస్తున్నాయి.

సంక్షోభానికి బీజం: గత మూడు దశాబ్దాల నాడు సరళీకృత, ఆర్థిక సంస్కరణ విధానాలు, గ్లోబలైజేషన్ వ్యాపార విధానాలతో ప్రపంచంలోని చాలా వ్యాపార వాణిజ్య సంస్థలు మన దేశంలోకి ప్రవేశించాయి. పెట్టుబడిదారీ, కార్పొరేటు వ్యాపారం లో లాభార్జనే ధ్యేయంగా వేరే దేశాల్లో నిషేదించిన మందులను మనదేశంలో విక్రయిస్తున్నాయి. ఆ విషపూరిత రసాయనాల వల్ల భూసారం క్షీణించి పోతోంది. భూమి కలుషితమైపోతోంది. వాతావరణం, పర్యావరణం విషపూరితమై పోతోంది. ఇలా అన్నదాతల నోట మట్టికొడుతూ, నేలమ్మ కడుపులో విషం నింపుతున్నారు. ప్రభుత్వాలు ప్రతి ఏటా ఈ మోసాలను చూస్తూనే నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నాయి. అందువల్ల వారి వ్యాపారాలు అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్నాయి. ఇలా నాసిరకం (నకిలీ) విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు మనదేశంలో సుమారు 30శాతం ఉన్నట్లు ఓ అంచనాలో తేలింది. పంటలకు ఆశించిన తెగుళ్లను నాశనం చేస్తామంటూ, అధిక దిగుబడిని ఇస్తాయి అంటూ నకిలీ పురుగు మందులు (బయో పెస్టిసైడ్స్) జీవన ఎరువులు (బయో ఫెర్టిలైజర్స్) రైతులకు అంటగడుతున్నారు. వీటి నాణ్యతను పరీక్షించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖకు ఒక ప్రయోగశాల కూడా లేనట్లు తెలుస్తున్నది. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 3,300 కంపెనీల పేర్లతో పలురకాల ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అనేక రకాల బ్రాండ్లతో అమ్ముతున్నారు. వీటిలో చాలా వాటికి తయారీ ప్లాంట్లు, పరిశోధన కేంద్రాలు, ఇతర మౌలిక సదుపాయాలు లేవని వ్యవసాయ అధికారులే చెబుతున్నారు. వీటిలో 355 కంపెనీలు మాత్రమే రిజిస్ట్రేషన్ (నమోదు)కు దరఖాస్తు చేశాయి. ఈ కంపెనీలు గత మూడేండ్లలో ఎన్ని మందులు అమ్మాయి? ఏయే ఉత్పత్తి ఎంత తయారు చేశాయి? అనే వివరాలు కూడా ఇవ్వడం లేదు. ఇస్తే జీఎస్‌టీ కట్టాల్సి ఉంటుంది. అంటే అనేక కంపెనీలు జీఎస్టీ కట్టడం లేదు. వాటికి ఉండాల్సిన అన్ని అర్హతలు సక్రమంగా లేవని తెలుస్తుంది. ఇలాంటి వాటిలో తయారైన మందుల వల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేడు మార్కెట్‌లో విచ్చల విడిగా సాగుతున్న నాసిరకం (నకిలీ) ఎరువులు, పురగు మందులు, విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకొని కట్టడి చేయాలి. ఇలా నిర్జీవ ఎరువులను, విత్తనాలను, పురుగు మందులను అమ్మే కంపెనీలపై కేసులు పెడుతూ వారి విష కౌగిలినుండి అన్నదాతలను రక్షించాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం : రష్యా, ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం వివిధ రంగాలతో పాటు వ్యవసాయ రంగంపై కూడా పడింది. ఎరువుల ధరలు అనూహ్యంగా పెరగటంతో పాటు తీవ్రమైన కొరత ఏర్పడే పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన పోటాష్, నత్రజని వంటి పదార్థాల కోసం మన దేశం ఉక్రెయిన్, రష్యా, బెలారస్ దేశాలపై ఆధారపడటమే ఇందుకు కారణం. అమ్మోనియా, నైట్రోజన్, నైట్రేట్స్, ఫాస్పేట్స్, పొటాష్, సల్ఫేట్ ధరలు 30శాతానికి పైగా పెరిగాయి. ఈ పరిణామంతో దేశీయ కంపెనీలు కూడా పెంచడం ఖాయం. ఇప్పటికే ఎరువుల రిటైల్ ధరలు పెరిగాయి. పొటాష్ ధర మొన్నటి వరకు బస్తా రూ.1050 ఉండగా, ఇప్పుడు రూ.1700కు ఎగబాకింది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు 50 నుంచి 70శాతం వరకు పెరిగాయి. బస్తా కాంప్లెక్స్ ఎరువు ధర రూ.1400 నుంచి 1900గా చెబుతున్నారు. మున్ముందు సరఫరా తగ్గుతుందేమోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ యుద్ధం ఎలా ఉన్నా ఏడాది పాటు ఎరువుల కోసం ఇబ్బంది పడాల్సి వస్తుందనిపిస్తుంది. యుద్ధాన్ని ఒక సాకుగా చూపి కృత్రిమ కొరత సృష్టించి కంపెనీలు ఇబ్బందుల పాలు చేస్తాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వాల కర్తవ్యం : జూన్‌లో వానాకాలం (ఖరీఫ్) పంటల సాగుబడి ప్రారంభం కానుంది. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని అన్నదాతల పెట్టుబడి వ్యయంపై అధిక భారం పడకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాలి. అసలే ఆరుగాలం కష్టపడినా లాభంలేదని నిరాశలో ఉన్న అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వేళ... "మూల్గే నక్కపై తాటిపండు"లా ఎరువుల ధరలు పెరగడం, కల్తీ, నాసిరకం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు దాడిచేస్తున్నాయి. వీటికి తోడు అతివృష్టి, అనావృష్టులు వెంటాడుతున్నాయి. పాలకులు ధరలను సరళతరం చేస్తూ,కొరత లేకుండా నిల్వ చేసుకుని సకాలంలో అందించాలి. డెబ్బై అయిదేండ్ల స్వాతంత్ర్య అమృతోత్సవాల వేళ అన్నదాతల ఆత్మ హత్యలదయనీయ స్థితిని నివారిస్తూ కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యతఈ దేశ, రాష్ట్రాల పాలకులపై ఉన్నదని మరువరాదు. అన్నదాతల భద్రతంటే? భారతజాతి ఆహార భద్రత అనేది కాదనలేని నిజం. అన్నదాతలు సుఖంగా దండుగ కాదు, పండుగ అనుకునేలా వ్యవసాయ రం(రైతాం)గానికి పాలకులు దన్నుగా నిలవాలి. రైతులు విత్తనం నాటిన నాటినుండి పంట అమ్ముకుని డబ్బులు చేతికి వచ్చే వరకు ఏ దశలోనూ దోపిడీకి గురికాకుండా చూడాలి.

## ముఖ్య మంత్రి, ఎం.పి., మంత్రి ఈశ్వర్ లకు పాలాభిషేకం



గొల్లపల్లి ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

గొల్లపల్లి మండల కేంద్రంలో రాపల్లి గ్రామం నుండి గోవిందుపల్లి వరకు ఒక కోటి రూపాయల బిటి రోడ్డు మంజురి చేసిన%శీ%ధుకు రాపల్లి గ్రామ రైతులు ముఖ్య మంత్రి కేసీఆర్ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపి వెంకటేష్ నేత పాలాభిషేకం చేశారు. ఈట్టి కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకరయ్య, జెడ్పీటీసీ గోస్కుల జలేందర్, ఏఎంసి ఫ్యాక్స్ చైర్మన్ డాక్టర్ సుంకిసాని రాజసుమన్ రావు, మార్కెట్ చైర్మన్ కంపెలి హన్మండ్లు, వైస్ ఎంపిపి ఆవుల సత్యం, వైస్ చైర్మన్ లింగా రెడ్డి, గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ జీల్లా మారంపల్లి బాబు, ఎంపిటిసి మంజుల రవీంద్రరావు, సర్పంచ్ నల్లా శ్యామ్, ఉప సర్పంచ్ గంద్ర సత్యంరావు, ఎక్స్ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, గుగ్గిళ్ల రాజమౌళి, బొడ్డు గోపాల్ రావు, బత్తిని సత్యనారాయణ, కొక్కుల శ్రీనివాస్, గ్రామ రైతులు యువకులు అధిక సంఖ్యలో పాల్గోని మంత్రి కి పాలభిచేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ జెండాకు ఆదివాసి బిడ్డల గౌరవ వందనం



మహాదేవపూర్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆదివాసి పిల్ల కొమ్మల్లోని అమృత్ సరోవరం జలాశయం వద్ద 'ఆజాదికా అమృత్ మహోత్సవం' స్వాతంత్ర్య భారత్ వజ్రోత్సవాలలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆదివాసి నాయక పోడు గిరిజనుల జీవనాధారమైన పిల్ల కొమ్మల్లో జెండా ఎగురవేయడం ఆదివాసి అస్తిత్వానికి నిదర్శనమని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు.

## బొడ్రాయి మహోత్సవం నిమిత్తం రూ. 25,000 విరాళం



తరిగొప్పుల ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

మండల కేంద్రంలో పునః ప్రాతిష్టాపన చేయ నిర్ణయించిన బొడ్రాయి మహోత్సవం నిమిత్తం పూజారి చెప్యాల సోమేశ్వర శర్మ కి తమ వంతు సహాయంగా 25,000 రూపాయలు విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపిటిసి అర్జుల మధు సుధన్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కొంరెల్లి రాజు నాయి, కోశాధికారి నడిగోటు కనుకయ్య నాయి, సభ్యులు నడిగోటు వెంకటస్వామి నాయి, శ్రీనివాస్ నాయి, వెంకటేష్ నాయి, సతీష్ నాయి, మల్లికార్జున్ నాయి, రాహుల్ నాయి, శ్రీకాంత్ నాయి, జంపన్న నాయి, సదానందం నాయి, శ్రీధర్ నాయి, జహంగీర్ బాబా నాయి తదితరులు పాల్గొన్నారు.



మౌలాలి, ఆండాళ్ నగర్, సాయిగార్డేన్ కాలనీలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాన కార్యదర్శి స్తంభంకాడి ప్రకాశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.. దేశసమగ్రతకు కట్టుబడి అందరం సోదరభావంతో మెలగాలని, పరస్పరం సహాయ సహకారాలతో ఉండాలని ప్రకాశ్ అన్నారు. రంజిత్, గోపినాథ్, పురుషోత్తం, గంగాధర్, పుష్ప, మంజుల, తిరుమల, రాధిక, శివాని పాల్గొన్నారు.

## మహాత్ముల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగాపీసీసీ డెలిగేట్ మర్రి ఆదిత్యారెడ్డి



సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన మహాత్ములు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని, వారి ఆశయాల సాధనకు వారి అడుగు జాడల్లో నడవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పీసీసీ డెలిగేట్, కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి ఆదిత్యారెడ్డి అన్నారు. మంగళవారం 77వ ఇండిపెండెన్స్ డే వేడుకల్లో భాగంగా బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావునగర్, సీసీ నగర్, సాయిబాబా టెంపుల్, ఐడీహెచ్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కాలనీ, బోయిగూడలో జరిగిన వేడుకల్లో పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీసీసీ సెక్రటరీ ఎన్. విఠల్, సీనియర్ నాయకులు డాక్టర్ శివకుమార్ లాల్, వేదప్రకాశ్ యాదవ్, పి. మనోజ్ కుమార్, బస్వరాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 76 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో కూడా స్వేచ్ఛ లేని జీవితాలు : ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు



జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

మన 76 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో కూడా స్వేచ్ఛ లేని జీవితాలు కొనసాగుతున్నాయని దేశవ్యాప్తంగా ప్రజల స్వేచ్ఛను, హక్కులను అణచి వేస్తున్నారని, చట్టాలను ఉల్లంఘించి పాలన కొనసాగుతోందని జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ అనే స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం ఎన్ హెచ్ ఆర్ సి స్వచ్ఛంద సంస్థ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు నక్క గంగారాం అధ్వర్యంలో 77 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎ.శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మానవ హక్కులను, మహిళల హక్కులను, ప్రజా స్వేచ్ఛను ప్రస్తుత సమాజంలో కాలరాస్తున్నరని అన్నారు. జగిత్యాల లోని ప్రభుత్వ మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిలో జరిగిన బాలింతల మరణాలు అవి మరణాలు కావు హత్యలని పేర్కొన్నారు. మెడికల్ మాఫియా చేస్తున్న కుట్రలతోనే ఆ హత్యలు జరిగాయని అన్నారు. మన సంస్థ పిర్యాదులతోనే జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసిందన్నారు. మంత్రి హరీష్ రావు కూడా స్పందించి ఆసుపత్రిని సందర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కన్వీనర్ పాదం కొమురయ్య, సీనియర్ జర్నలిస్ట్, సమాజ సేవకులు, ఉద్యమాల నేత చుక్క గంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పం చిన్నరెడ్డి, బొజ్జ ప్రకాష్, పల్లికొండ అనిల్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు తునికి రాజేష్, మహిళ విభాగం అధ్యక్షులు గంగం జలజ, పాత రాణి, గాదె జమున, సాతరపు పద్మ, శైలజ, యూత్ వింగ్ ప్రెసిడెంట్ సంతోష్, రాంప్రసాద్ రావు, రవీందర్, గంగ ప్రసాద్, సంస్థ సభ్యులు తదితులు హాజరయ్యారు.

## త్వరలో తెలంగాణ లో ఏకనాథ్ షిండేతో భారీ బహిరంగ సభ

హైదరాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీని కేంద్ర కార్యాలయం ముంబై కి నుంచి రావాలనీ పిలుపు రావటంతో ముంబై వెళ్ళిన సింకారు శివాజీ. తనతో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపి కిషణ్ కూడా ఉన్నారు. శివసేన పార్టీ సెంట్రల్ కార్యదర్శి అభిజిత్ అడ్సుల్ తో భేటీ అయిన సింకారు శివాజీ. రానున్న రోజులలో జరగబొయే అసెంబ్లీ ఎన్నికల పైన చర్చా మరియు పార్టీ బలోపేతం కోసం కార్యాచరణ. ఈ సందర్భంగా శివసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ మాట్లాడుతూ.... సెంట్రల్ కార్యదర్శి అభిజిత్ అడ్సుల్ తో జరిగిన భేటీలో కీలకమైన అంశాల పైన చర్చించి నట్టు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన పార్టీ నుంచి%బ% బలమైన అభ్యర్థులను భరిలో దించేందుకు ప్రణాళిక సిద్ధం చెయ్యాలని హైకమాండ్ తెలిపినట్టు అన్నారు. ముఖ్యంగా మహారాష్ట్ర తెలంగాణ భౌగోళిక సరిహద్దు ప్రాంతాల్లోని నియోజకవర్గాలలో ప్రత్యేక దృష్టి పెట్టి పార్టీ బలోపేతం చేసేందుకు సిద్ధం అవ్వాలనీ అభిజిత్ అడ్సుల్ అన్నారని తెలిపారు. శివసేన పార్టీ అధినేత మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే ని తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రానికీ ఆహ్వానించిన విషయం తెలిపారు. హైదరాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభలో ఏక్నాథ్ షిండే ముఖ్య అతిదులుగా పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మహారాష్ట్ర పర్యాటనల వలన మహారాష్ట్రలో ఎలాంటి ప్రభావం ఉండదని తేల్చి చెప్పారు. శివసేన పార్టీ ప్రభావం తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా ఈ సారి చూపిస్తామని దీమ వ్యక్తం చేశారు. 1200 మంది తెలంగాణ రాష్ట్ర అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయనీ అవన్నీ గాలికి వదిలేసి మహారాష్ట్ర చుట్టు పిచ్చి పెట్టినట్టు తిరగటం ఎ మాత్రం అర్థం కావడం లేదని అన్నారు.



రహస్య మిత్ర పార్టీలు ఎంఐఎం, బిఆర్ఎస్ లకు శివసేన సత్తా చూపిస్తామనీ అన్నారు. దేశం కోసం ధర్మం కోసం పని చేస్తున్న వారికీ శివసేన పార్టీ పిలుస్తుందని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపి కిషణ్ మరియు మహారాష్ట్ర యువ సేన నాయకుడు సెపూరీ సాయి ఉన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు ప్రతిభ కనబరిచారు





జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో ఉత్సాహవంతమైన ప్రతిభ కనబరుస్తున్నారని జిల్లా విద్యాశాఖ కే గర్వకారణం అని సంక్షేమ శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జగిత్యాల ఖిలాలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా గౌరవ మంత్రివర్యులు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల సందేశం అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల శాసనసభ్యులు విద్యాసాగర్ రావు, చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా జిల్లా ఎస్పీ ఏ. భాస్కర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావా వసంత, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులతో కలసి వీక్షించారు. మహా హర్ కదం కదమ్ ఫర్ పాటతో జిల్లా మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ జగిత్యాల గర్ల్స్-01 ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 'నూటొక్క రాగాల తెలంగాణ' అనే పాటతో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల లక్ష్మీపూర్ పెగడపల్లి మెట్ట చిట్టాపూర్ విద్యార్థులు ఆకట్టుకున్నారు. "ఏక్ తేరా నామ్ హాయ్ సాజా" అనే పాటతో సోషల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ జగిత్యాల స్టూడెంట్స్ డాన్సుల రూపంలో అలరించారు. 'పుడమి ఎదల పైన పురుడోసుకున్న' అనే పాటకు జిల్లా పరిషత్ హై స్కూల్ కొండాపూర్ మండలం మేడిపల్లి విద్యార్థులు ఉత్సాహవంతమైన ప్రదర్శన చేశారు. 'నింగి వంగి నేల పొంగి' అనే పాటకు గర్ల్స్ హై స్కూల్ పురానిపేట్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. నెత్తురు మరిగితే అనే పాటకు గురుకుల బాలికల పాఠశాల తాటిపల్లి మండలం (మల్యాల) విద్యార్థులు ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ సాంస్కృతిక ప్రదర్శనలు ముగింపు అనంతరం మంత్రి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## దేశంలో అన్నిరంగాల్లో తెలంగాణ ముందంజ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్





జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

అన్ని రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం దూసుకెళుతున్నదని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఖిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని పలువురు శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, సేవా కార్యక్రమాలు నిర్వహించిన పలువురికి ప్రశంస పత్రాలు అందజేశారు .పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారిని అభినందించారు. సంక్షేమ పథకాల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ముందుందని ఆయన గుర్తు చేశారు. అన్ని వర్గాల వారికి రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పిస్తూ యువతకు ఉపాధి రంగంలో అన్ని రకాల అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ అనే భేదం లేకుండా సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ రాష్ట్రపురోభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అధికారులకు 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా ఖిలా లో వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయని సంక్షేమ శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్ తెలిపారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చివరిలో భాగంగా వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల శాసనసభ్యులు విద్యాసాగర్ రావు, చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, జిల్లా ఎస్పీ ఏ. భాస్కర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులతో కలసి మంత్రివర్యులు స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఆయా శాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాల్స్ కనువిందు చేశాయని మంత్రి అన్నారు. స్టాల్స్ వద్ద వివిధ శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖల సమగ్ర సమాచారాన్ని మంత్రివర్యులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా పిల్లల వికలాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతులు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ జగిత్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జగత్యాల,షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, ఖాదీ వస్త్రాలు, మెప్మా, పశు సంవర్ధక శాఖ నీటిపారుదల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ.స్టాల్స్ అలరించాయి.



వి ధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు 77 వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సత్యపాల్.

## జాతీయ జెండా ఎగురవేసిన మర్రి శశిధర్ రెడ్డి



సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సనత్నగర్ నియోజకవర్గంలో మంగళవారం ఎన్.డీ.ఎం.ఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ మర్రి శశిధర్ రెడ్డి పలు ప్రాంతాల్లో వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సనత్ నగర్ డివిజన్ లోని వైష్ణవి ఫోటో స్టూడియో వద్ద, రాంగోపాల్ పేట నల్లగుట్ట, బెన్సన్ తాజ్ హోటల్ పక్కన ఉన్న బంకర్స్ వద్ద, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే బన్సీలాల్ పేట డివిజన్ న్యూ భోలక్ పూర్ హనుమాన్ ఆలయం వద్ద జాతీయ జెండా పండుగకు హాజరయ్యారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, బీజేపీ నాయకులు నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, గుంటి సత్యనారాయణ, దయానంద్ రావు, సగత్ వాళ్ వంశీ, మైనార్టీ నాయకులు అఫ్జల్, షేక్ గౌస్, ఉస్మాన్, యూసుఫ్, నర్సింగ్ రావు, హరి, ఘన్సాబ్, రవి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సొసైటీ బ్యాంకు ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు



ఎల్కతుర్తి ఆగస్ట్ 15 (ప్రజామంటలు)

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసిన ఎమ్మార్వో జగత్ సింగ్ జెండా ఎగరవేసిన అనంతరం స్కూల్ పిల్లలకు బుక్కులు పెన్నులు బ్రౌహుకరించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎమ్మార్వో జగత్ సింగ్ ఎల్కాతుర్తి ఎస్ఐ రాజకుమార్ ఎమ్మార్వో సిబ్బంది పాల్గొనడం జరిగినది సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో సింగల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగినది ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు ఎంపీపీ మేకల స్వప్న ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, వైస్ చైర్మన్ శేషగిరి, వైస్ ఎంపీపీ తంగడ నగేష్ ,రైల్వే బోర్డు మెంబర్ వెల్తురు స్వామి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు ఎడ్ల రవీందర్ రెడ్డి, హింగే భాస్కర్, లోకిని సూరయ్య, మన్సూర్తి సమ్మయ్య, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవపూర్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఎల్కతుర్తి ఆగస్టు 15 (ప్రజామంటలు)

ఎల్కతుర్తి మండలంలోని కేశవపూర్ గ్రామంలో స్వతంత్ర దినోత్సవ సందర్భంగా కేశవాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర భీమ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర రమేష్, పోలు అశోక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మోడెం రాకేష్ గౌడ్, ఇనుగాల సుధాకర్, మోడెం రాజయ్య, కసరబోయిన కిరణ్, ఈర దయాకర్, శ్రీనివాస్, మోడెం సుఖేష్, పోలు రవి, ఇళయరాజా,
ఏల్తూరి ప్రభాకర్, కొండపలకల కొమురయ్య, పిండి శెట్టి సారంగపాణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర భీమ్ రాజ్ ఉపాధ్యక్షులు రాకేష్ గౌడ్, ఈర తరుణ్, ఈర రాణా ప్రతాప్, ఈర రజనీకర్, మరాఠి నితిన్, సిద్దు, రాకేష్, పస్తం రమేష్, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




శాతవాహన హైస్కూలు జగిత్యాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, విద్యార్థుల కోలాహలం



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిలాలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని పొందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కో ఆర్డినేటర్ రాగుల పరశురామ్ గౌడ్



నర్మెట్ట మండలంలో ఎంఎల్ఏ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కి తిరుగులేదు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరులు దుష్ప్రచారం మానుకోవాలని మండిపడ్డ నర్మెట్ట మండల సర్పంచులు. జనగామ నియోజకవర్గ ఎంఎల్ఏ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కి మద్దతుగా నిలిచిన నర్మెట మండల సర్పంచులు.

## హ్యాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా పండుగ వేడుకలు

### - చీఫ్ గెస్ట్ గా తలసాని సాయికిరణ్ యాదవ్



**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

గాంధీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న భారీ గాంధీ విగ్రహం వద్ద పద్మారావునగర్ హ్యాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు 77వ ఇండిపెండెన్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీ.ఆర్.ఎస్ సికింద్రాబాద్ పార్లమెంటరీ ఇంచార్జీ తలసాని సాయి కిరణ్ యాదవ్ మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్. వెంకటేషన్ రాజు, నాగులపల్లి మల్లేశ్, మహేశ్, టిల్లూ, షెట్ల అంబికా ముదిరాజ్, షెట్ల రజనీష్, తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ రవికాంత్

**గొల్లపల్లి ఆగస్టు 15 (ప్రజామంటలు)**



గొల్లపల్లి మండలంలో 77వ భారత స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శంకరయ్య, సింగిల్ విండో ఫోరం జిల్లా చైర్మన్ డాక్టర్ రాజసుమన్ రావు, సర్పంచ్ నిశాంత్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ హన్మండ్లు, గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ బాబు, తహసిల్దార్ రవికాంత్, ఏఓ కరుణ, ఎస్సై నరేష్, ఎంఈఓ జమునాదేవి, మండల వైద్యాధికారి డా. రవీందర్, ట్రాన్స్ కో ఏఈ దివాకర్ రావు, ఏపీఎం త్రివేణి, ప్రిన్సిపాల్ లు, మల్లయ్య, రాజ్ కుమార్, ప్రత్యేక అధికారి పద్మ, సంబంధిత కార్యాలయాల్లో, కళాశాలలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, స్థానిక ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. రాజకీయ పార్టీల కార్యాలయల్లో, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల్లో, వ్యాపార, వాణిజ్య, కుల, యువజన, మహిళ రైతు, వృత్తి సంఘాల కార్యాలయాల్లో స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ భావాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జెండా పండుగను అట్టహాసంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులతో భారీ ర్యాలీలు నిర్వహించారు. జాతీయ నాయకుల వేషాధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సిబ్బంది విద్యార్థులు, యువజన కుల సంఘాలు, వివిధ నాయకులు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నాయి.

## నిజాంపేట్ లో ఘనంగా ఇండిపెండెన్స్ డే వేడుకలు



**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం నిజాంపేట్ విలేజ్ వసంతనగర్ కాలనీలోని పాండురంగ ఆర్కేడ్ అపార్ట్ మెంట్ వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా అపార్ట్ మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సురేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మురళీ కృష్ణ, ఆర్కే సంజీవ్. పొట్లకాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. రాంనగర్ లో క్రాంతి ప్రజా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఇండిపెండెన్స్ డే వేడుకల్లో మురళీ మోహన్ ముదిరాజ్, అల్లం దుర్గా సురేశ్, సంజయ్, చింతల వెంకటేశ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు. బోయిగూడ లోని ముదిరాజ్ భవన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడులకు కన్నుల పండువగా జరిగాయి.



హర్ ఘర్ తిరంగా పేరిట స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరగగా ప్రతి ఇంట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలు తమ దేశభక్తిని చాటుకున్నారు. ఇదిలా ఉండగా ఈ చిన్నారి సిరిసిల్ల గుణ శ్రయి జాతీయ పతాకాన్ని చేత భూని పలువురిని ఆకర్షిస్తున్నాడు.

## బస్సులు సకాలంలో నడిపి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి



ఆదోని:సకాలంలో బస్సులు నడిపి ప్రయాణికుల మెప్పు పొందేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి సూచించారు. ఆదోని ఆర్టిసి బస్టాండ్లో బస్ సర్వీస్‌ను డిపో మేనేజర్ మహమ్మద్ రఫీక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో బస్సులు నడిపి సంస్థ పురోగతికి ఉద్యోగులు కృషి చేయాలన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టిసిని ప్రభుత్వంలోకి విలీనం చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారికి అండగా నిలిచారని తెలిపారు. గతంలో సకాలంలో జీతాలు రాని పరిస్థితి ఉండేదని చెప్పారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం వల్ల సకాలంలో జీతాలు చెల్లిస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఇబ్బందులకు గురికాకుండా సకాలంలో బస్సులు నడిపి సంస్థ అభివృద్ధికి దోహదపడేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. డిపో మేనేజర్ మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ... ప్రతి అరగంటకోసారి కర్నూలుకు బస్సు నడుపుతున్నామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన బస్సు సర్వీసు ఫోర్ సింగిల్ కర్నూలుకు నడుపుతామని తెలిపారు. ఉద్యోగులను సమన్వయం చేసుకుని ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ గమ్యం చేరుస్తున్నామని చెప్పారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి వరం



మంత్రాలయం:ముఖ్యమంత్రి సహాయ నిధి చికిత్స చేయించుకున్న పేదలకు ప్రభుత్వం అందించే చేయూత అని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని సుంకేశ్వరి గ్రామానికి చెందిన సోమిరెడ్డి గారి నర్సిరెడ్డి, రచ్చుమర్రి గ్రామానికి చెందిన కోసిగి సుజాతమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా నర్సిరెడ్డికి రూ.2.30 లక్షలు, సుజాతమ్మ రూ.17 వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. బాధితులు ఎమ్మెల్యేకు శాలువా, పూలమాల వేసి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచి ముక్కరన్న నాయకులు రఘునాథ్ రెడ్డి, ఆంజినేయ్య, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అయ్యప్ప పాల్గొన్నారు.

## ఎర్రమట్టి అక్రమంగా తరలింపు



చెన్నేకొత్తపల్లి: చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో కొందరు ఎర్రమట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. మట్టి తరలింపు ప్రాంతా నికివెళ్లగా మట్టి తవ్వుతున్న పొక్లెయిన్ వేగంగా అక్కడి నుంచి వెళ్లిపోయింది. రోజూ ఆరేడు ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌లో 10 నుంచి 15 ట్రిప్పుల వరకు మట్టిని తరలిస్తున్నారు. ఇలా 70 నుంచి 100 ట్రాక్టర్ల మట్టి తరలిపోతోంది. డిమాండ్‌ను బట్టి ట్రాక్టరు మట్టి రూ.700 నుంచి రూ. 1000 వరకు విక్రయిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. విషయాన్ని తహసీల్దార్ సుబ్బలక్ష్మీ దృష్టికి తీసుకెళ్లగా అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## తాగునీటికి రోడ్డెక్కిన ప్రజలు



రాయదుర్గం: పట్టణంలోని వాల్మీకినగర్ ప్రజలు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ రాయదుర్గం– బళ్ళారి రోడ్డుపై బైఠాయించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో రాయదుర్గం ఎస్ఐ సుమన్ ఆందోళనకారులకు నచ్చచెప్పి మున్సిపల్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ వాల్మీకినగర్ కొండకింద ప్రాంతంలో 300 మంది వరకు నివాసం ఉంటున్నామని, అక్కడ మినీట్యాంకులు కట్టినా పైపులైన్ కనెక్షన్ ఇవ్వలేదన్నారు. మున్సిపల్ అధికారులు రోజుకు రెండు ట్యాంకర్లు పంపుతున్నా ఏమాత్రం సరిపోవడం లేదు. వ్యవసాయతోటలు, ఉప్పునీటి బోర్ల నుంచి తెచ్చుకుంటున్నామని దుర్గయ్య, గోపి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ దివాకర్‌రెడ్డి హామీ ఇవ్వడంతో శాంతించారు.

## విదేశీ విద్యకు పేద విద్యార్థులను దూరం చేసే కుట్ర

### - తెదేపా శ్రేణుల ఆందోళన



పుట్టపర్తి,:ఆంక్షలు పెట్టి విదేశీ విద్యను పేద విద్యార్థులకు దక్కకుండా వైకాపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెదేపా శ్రేణులు ఆందోళనకు దిగాయి. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో తెదేపా అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలు, తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ పేరుతో ఉన్న విదేశీ విద్య పథకాన్ని ముఖ్యమంత్రి తన పేరు మీద మార్చుకొని అవమానించడమే కాకుండా పేద విద్యార్థులకు మోసం చేశారని ధ్వజమెత్తారు. ఈనెలలో విదేశీ విద్య పథకాన్ని అనంతపురం జిల్లాలో ఇద్దరు, పుట్టపర్తిలో ముగ్గురికే వర్తింపుజేశారని వాపోయారు. ఎస్సీలకు అన్యాయం చేశారంటూ కదిరిలో ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతపురం, కదిరి, కుందుర్పి, చిలమత్తూరు, గుంతకల్లు, రాయదుర్గం, తాడిపత్రి, తదితర ప్రాంతాల్లో నిరసనలు తెలిపారు. అనంతపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెదేపా బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల కడుపు కొట్టిన ముఖ్యమంత్రికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెదేపా హయాంలో 4923 మందికి రూ.364.98 కోట్లు ఇస్తే వైకాపా అధికారంలోకి వచ్చాక 213మందికి కేవలం రూ.19కోట్లు ఇచ్చారన్నారు. తెదేపా బీసీసెల్ జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మీ నరసింహులు, గాండ్ల సాధికారత రాష్ట్ర కన్వీనరు విశాలాక్షి, ఈడిగ సాధికారత నాయకులు గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి ముందే బీటలు వారిన జిజిజిహెచ్ భవనం

కర్నూలు : కొన్నేళ్లపాటు చెక్కు చెదరకుండా ఉండాల్సిన నిర్మాణ పనులు ప్రారంభం కాకముందే కూలిపోతున్నాయని, దీనికి బాధ్యులపైన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశారు డిమాండ్ చేశారు. కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తోన్న సెంట్రల్ ల్యాబ్ భవన నిర్మాణాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గౌస్ దేశారు మాట్లాడుతూ.. ఈ నెలాఖరులోపు ల్యాబ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, భవనం ప్రారంభం కాకముందే గోడలు బీటలు వారా యని తెలిపారు. ఈ భవన నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లు, పనులను పర్యవేక్షిస్తోన్న ఇంజనీర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీటలు వారిన గోడలను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రారంభం కాకముందే ఈ రకంగా గోడలు బీటలు వారడం దారుణమని తెలిపారు. భవన నిర్మాణంలో ఎక్కడా నాణ్యత పాటించలేదని, క్యూరింగ్ సరిగా లేదని అన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఏం చేస్తోందని ప్రశ్నిం చారు. కాంట్రాక్టర్లు, అధికారులు, అభివద్ధి కమిటీ కుమ్మక్కై ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## నీతివంతమైన పాలన తోనే సామాన్యుల జీవితాల్లో మార్పు

### - పీసీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ కోట నీలిమ



**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో సనత్ నగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా రాంగోపాల్పేట డివిజన్లో 200 మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాం గోపాల్ పేట డివిజన్లోని 300 మంది విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేశారు. సనత్ నగర్ నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో కలిపి 13 చోట్ల కార్యకర్తలు ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను డాక్టర్ కోటా నీలిమ ఆవిష్కరించారు. సనత్ నగర్ నుంచి బేగంపేట్, మోండా మార్కెట్ మీదుగా పద్మారావు నగర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ.... ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే అవినీతి లేని పాలన ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నేటి పాలకుల నిర్లక్ష్యంతోనే నగరంలో ఇంకా బస్తీలు దుర్భరమైన పరిస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల నుంచి వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, స్థానిక ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ డిపో నందు ఆర్మీ రిటైర్డ్ ఆఫీసర్ చే జెండా ఆవిష్కరణ



**హుస్నాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ డిపో నందు మన ఎండి సజ్జనార్ ఆదేశానుసారం ఆర్మీ రిటైర్డ్ ఆఫీసర్ బి. రామచంద్ర మరియు మరల వెంకట్ రెడ్డి చే హుస్నాబాద్ డిపో నందు జెండా ఆవిష్కరణ చేపించడం జరిగింది. అనంతరం వీరిద్దరికి డిఎం చేతుల మీదుగా సన్మానం చేయనైనది. ఈ సందర్భంగా మరాలవెంకటరెడ్డి గారు మాట్లాడుతూ దేశం కోసం బార్డర్లో ఒక సైనికులు ఏ విధమైనటువంటి కష్టాలు చవిచూశారో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మరియు ఎస్టిఐ ఏఎంఎఫ్ మరియు ఆఫీస్ సూపర్డెంట్, సెక్యూరిటీ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది, మరియు కండక్టర్,డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.

## దేశానికి స్వాతంత్ర్యం ఫలాలు అందలేదు

### - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



**హుస్నాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఇప్పటికీ వరకు భారత దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందకుండా పాలకులు అడ్డుపడుతూ కార్పోరేట్ బడా పారిశ్రామిక వేత్తలకు దేశసంపద నంత దొచి పెడుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ పాలకుల పనితీరుపై ధ్వజమెత్తారు. మంగళవారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన గడిపె మల్లేశ్ మాట్లాడుతూ.... ప్రజల ఓట్లతో గెలిచిన పాలకులు అధికారం ఇచ్చిన పేద ప్రజలకు సంక్షేమ కోసమే కృషి చేయాలని లేకుంటే భవిష్యత్తులో ప్రజా ఆగ్రహానికి గురి కావడం తప్పదని గడిపె మల్లేశ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్



**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు)**

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్ డివిజన్ లోని వారాసిగూడ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన సికింద్రాబాద్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ వల్లారపు శ్రీనివాస్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బౌద్ధనగర్ డివిజన్ టీడీపీ ప్రెసిడెంట్ గరిగే ప్రవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనం పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే.. బీ విటమిన్లు తీసుకోవాల్సిందేనా..?




సమతుల ఆహారం తీసుకోవాలని మన పెద్ద వాళ్లు చెప్తుంటారు. అంటే మన శరీరానికి కావాల్సిన మినరల్స్, విటమిన్స్ లభించే ఆహారాలు. కొంచెం నీరసంగా అనిపించగానే ట్యాబ్లెట్లు వేసుకుంటాం. కానీ, ఆ నీరసం ఎందుకు వచ్చిందని ప్రశ్నించుకోం. మనం పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల ఆహారాలు తినేలా ప్లాన్ చేసుకోవాలి. వీటిలో ముఖ్యంగా విటమిన్ బీ ఫుడ్స్ ఉండటం చాలా అవసరం. బీ విటమిన్ ఆహారాలు నిత్యం తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా చాలా వరకు మనల్ని మనం కాపాడుకోవచ్చు. బీ విటమిన్స్ 8 రకాలు .. బీ1, బీ2, బీ3, బీ5, బీ6, బీ7, బీ9, బీ12. ఇవి నీటిలో కరిగుతాయి. మన శరీరం వివిధ విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ విటమిన్లు శక్తి ఉత్పత్తి, మెదడు పనితీరు, డీఎన్ఏ సింథసిస్, కణ జీవక్రియతో సహా అనేక రకాల ప్రక్రియల్లో పాల్గొంటాయి. శరీరానికి ఆహారాన్ని శక్తిగా మార్చడంలో, రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడం, మానసిక స్థితి, జీవక్రియను నియంత్రించడంలో బీ విటమిన్లు సహాయపడతాయి. వాటి ప్రాధాన్యతను వివరంగా తెలుసుకుందాం. శక్తి ఉత్పత్తికి, గుండె, కండరాలు, నాడీ వ్యవస్థ సరైన పనితీరుకు బీ1 (థయామిన్) అవసరం. ఇది కార్బోహైడ్రేట్ల జీవక్రియలో కూడా పాల్గొంటుంది. ఇది మన ఆహారంలోని చక్కెరలను విడగొడ్తుంది. మెదడుకు కావాల్సిన రసాయనాలను అందిస్తుంది. ఫ్యాటీ ఆసిడ్స్‌ను ప్రొడ్యూస్ చేస్తుంది. హార్మోన్స్‌ని సింథసైజ్ చేస్తుంది. బీ 1 లోపం కారణంగా బరువు కోల్పోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, గుండె సంబంధ సమస్యలు, కాళ్లు, చేతులు తిమ్మిర్లుగా అనిపించడం వంటి సమస్యలు కనిపిస్తాయి. హెూల్ గ్రెయిన్స్, రైస్, సోయా బీన్స్, బ్లాక్ బీన్స్, నట్స్, బఠానీలు, కమలాపండు వంటివి తినడం ద్వారా బీ1 విటమిన్ పొందవచ్చు. బీ 2 (రైబోఫ్లావిన్) శక్తి ఉత్పత్తి, కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రోటీన్ల జీవక్రియలో పాత్ర పోషిస్తుంది. ఇది ఆరోగ్యకరమైన చర్మం, కళ్ళు, నాడీ వ్యవస్థను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది. తీసుకున్న ఆహారంలో నుంచి ఫ్యాట్స్‌ను విడగొట్టి.. విటమిన్ బీ 6 ని శరీరానికి తగినట్లు మారుస్తుంది. బీ 2 లోపం కారణంగా నోటి పుండ్లు, పెదవుల వాపు, పగుళ్లు, జుట్టు ఊడటం, కళ్లు ఎర్రబడటం, స్కిన్ డిజార్డర్స్ కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం ఎక్కువగా ఉంటే ఎనీమియాకు దారితీయవచ్చు. ఓట్స్, పెరుగు, మజ్జిగ, పుట్టగొడుగులు, బాదం పప్పు, ఆకుకూరలు, పాలు, అవకాడోలలో బీ 2 విటమిన్ లభిస్తుంది. బీ 3 (నియాసిన్) శక్తి ఉత్పత్తి, డీఎన్ఏ సింథసిస్, నాడీ వ్యవస్థ పనితీరులో పాల్గొంటుంది. ఇది ఆరోగ్యకరమైన చర్మం, నరాలు, జీర్ణవ్యవస్థను నిర్వహించడంలో సాయపడుతుంది. ఈ విటమిన్ మనం తీసుకునే ఆహారంలో ఉన్న కార్బోహైడ్రేట్స్, ఫ్యాట్స్, ప్రోటీన్స్‌ని శరీరానికి కావల్సిన పద్ధతిలోకి మారుస్తుంది. మెటబాలిజంకు సహకరిస్తుంది. బీ 3 విటమిన్ లోపం కారణంగా ఎర్రగా మారిన నాలుక, వాంతులు, డయేరియా, కాన్స్టిపేషన్, తలనొప్పి, నీరసం, డిప్రెషన్ వంటి ఆరోగ్య సమస్యలు కనిపిస్తాయి. విటమిన్ బీ 3 ఎక్కువగా పప్పు ధాన్యాలు, హెూల్ గ్రెయిన్స్, నట్స్, గ్రీన్ పీస్, అవకాడో, మష్రూంస్, బ్రౌన్ రైస్, వేరు శనగల్లో దొరుకుతుంది. బీ 5 (పాంటోథెనిక్ యాసిడ్) శక్తి ఉత్పత్తి, హార్మోన్ సంశ్లేషణ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తిలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇది మన శరీరంలో ప్రొటీన్స్, ఫ్యాట్స్, కో–ఎంజైమ్స్‌లను క్రియేట్ చేస్తుంది. ఎర్ర రక్త కణాలు ఈ విటమిన్‌ను శరీరమంతా తీసుకెళ్తుంది. ఈ విటమిన్ లోపిస్తే కాళ్ళూ, చేతులూ మంటలూ, తిమ్మిరి, తలనొప్పి, చిరాకు, నిద్రలేమి, ఆకలి లేకపోవడం వంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్యల నివారణకు పొద్దుతిరుగుడు విత్తనాలు, అవకాడో, బంగాళా దుంపలు, బ్రోకలి, ఓట్స్, శనగలు, వేరు శనగలు ఎక్కువగా తింటూ ఉండాలి. బీ 6 (పిరిడాక్సిన్) ప్రోటీన్ జీవక్రియ, రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తి, నాడీ, రోగనిరోధక వ్యవస్థల పనితీరులో పాల్గొంటుంది. ఇది సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్లు, న్యూరోట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తిలో కూడా సాయపడుతుంది. మనం తినే ఆహారంలో నుంచి ఫ్యాట్స్, కార్బోహైడ్రేట్స్ విడగొడ్తుంది. మెదడు అభివృద్ధి చెందడానికి సహకరిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. బీ 6 విటమిన్ లోపం కారణంగా ఎనీమియా, పెదవులు పగలడం, నాలుక వాపు, ఇమ్యూన్ సిస్టం బలహీన పడడం, డిప్రెషన్ వంటి సమస్యలు వస్తాయి. ఈ విటమిన్ ఎక్కువగా శనగలు, బంగాళా దుంపలు, పాలకూర, సోయా బీన్స్, ఎర్ర కందిపప్పు, పెసరపప్పు, అల్లం, వెల్లుల్లి, బ్రౌన్ రైస్‌లలో దొరుకుతుంది. బీ 7 (బయోటిన్) శక్తి ఉత్పత్తి, కొవ్వు జీవక్రియతోపాటు కొవ్వు ఆమ్లాలు, గ్లూకోజ్ సింథెసిస్‌లో ప్రధానపాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన చర్మం, జుట్టు, గోర్లకు అండగా ఉంటుంది. డీఎన్ఏను రెగ్యులేట్ చేస్తుంది. మనం తీసుకునే ఆహారంలో నుంచి ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్, ఫ్యాట్స్ విడగొడుతుంది. బీ 7 విటమిన్ లోపం కారణంగా జుట్టు పల్చబడడం, గోళ్ళు పెళుసుగా తయారవడం, నీరసం, డిప్రెషన్ వంటి సమస్యలు వస్తాయి. ఈ విటమిన్ ఎక్కువగా పొద్దుతిరుగుడు విత్తనాలు, అరటి పండు, అవకాడో, కాలీఫ్లవర్, పుట్టగొడుగులు, పాలు, వేరు శనగ పప్పుల్లో లభిస్తుంది. డీఎన్ఏ సింథెసిస్‌తోపాటు కణ విభజన, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి బీ 9 (ఫోలిక్ యాసిడ్) అవసరం. ఇది గుండె జబ్బులకు ప్రమాదాన్ని తెచ్చిపెట్టే హెూమోసిస్టీన్ స్థాయిల నియంత్రణలో కూడా పాల్గొంటుంది. విటమిన్స్, ఎమైనో యాసిడ్స్ మెటబాలిజంకు తోడ్పడుతుంది. కణ విభజన సక్రమంగా జరిగేలా చూస్తుంది. ఈ విటమిన్ లోపిస్తే తలనొప్పి, నీరసం, చిరాకు, నోటి పుండు రావడం చూడొచ్చు. చర్మం, జుట్టు, గోర్లలో మార్పులు వస్తాయి. ఈ విటమిన్ ఎక్కువగా మనకు ఆకుకూరలు, అవకాడో, బొప్పాయి, ఆరెంజ్ జ్యూస్, బీన్స్, నట్స్, సోయా బీన్స్, రాజ్మా, కాప్సికం, బీట్‌రూట్‌లలో దొరుకు తుంది. బీ 12 (కోబాలమిన్) ఎర్ర రక్త కణాల ఉత్పత్తి, డీఎన్ఏ సింథెసిస్, నాడీ వ్యవస్థ పనితీరులో పాల్గొంటుంది. ఇది ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడంలో సాయపడుతుంది, హెూమోసిస్టీన్ జీవక్రియకు ఇది అవసరం. ఈ విటమిన్ ఎర్ర రక్త కణాలు ఉత్పత్తయ్యేలా చేస్తుంది. మెదడూ, నరాల వ్యవస్థ సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. ఈ విటమిన్ లోపిస్తే మలబద్ధకం. ఆకలి లేకపోవడం, కాళ్ళూ, చేతులూ తిమ్మిర్లు, జ్ఞాపక శక్తి తగ్గిపోవడం, డిప్రెషన్, నీరసం వంటి సమస్యలు కలుగుతాయి. వీటి నివారణకు పాలు, మజ్జిగ, పెరుగు, పన్నీర్, ఛీజ్, బటర్, న్యూట్రిషనల్ యీస్ట్, ఫోర్టిఫైడ్ ఆల్మండ్ మిల్క్ తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.

# రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ ఆధారంగా సరుకుల పంపిణీ



నిర్మల్: రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాలశాఖ ద్వారా పేదలకు అందిస్తున్న నిత్యావసరు సరుకుల పంపిణీలో పారదర్శకత కోసం రేషన్ డీలర్లకు మళ్లీ ఈ–పాస్ (బయోమెట్రిక్ విధానం) అమలు చేయనుంది. ఈనెల నుంచే దీన్ని అమలు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ సాంకేతిక కారణాలతో వచ్చే నెల నుంచి వందశాతం ఈ–పాస్ సరుకుల పంపిణీకి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. కరోనాకు ముందు ఆయా రేషన్ షాపు డీలర్లకు ఈ–పాస్ విధానం ద్వారా బియ్యాన్ని రేషన్ షాపులకు సరఫరా చేసేది. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తాత్కాలికంగా దీన్ని రద్దు చేసి మ్యానువల్ విధానంలో అమలు చేస్తుండడంతో రేషన్ డీలర్లు ఈ–పాస్ విధానం ద్వారా బియ్యం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 8.17లక్షల కుటుంబాలున్నాయి. 7.72 వేల కుటుంబాలు రేషన్ పొందుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 355 రేషన్ దుకాణాలకు గాను 1.92లక్షల కుటుంబాలు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 278 దుకాణాలకుగాను 1.40 లక్షల కుటుంబాలు, మంచిర్యాల జిల్లాలో 423 రేషన్ షాపులకుగాను 2.20లక్షలు, నిర్మల్ జిల్లాలో 412 రేషన్‌షాపులకుగాను 2.10 లక్షల కుటుంబాలు రేషన్ పొందుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతినెలా 1 నుంచి 15లోగా తెల్లరేషన్‌కార్డుతో పాటు అంత్యోదయ, అన్నపూర్ణ, తదితరకార్డులున్న వారికి ఒక్కొక్కరికి 5కిలోల చొప్పున బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం ప్రతినెలా రేషన్ బియ్యాన్ని అందిస్తున్న నేపథ్యంలో వచ్చే నెల నుంచి ఈ–పాస్ విధానం ద్వారా రేషన్ డీలర్లకు బియ్యాన్ని సరఫరా చేయనున్నారు.

# అంచనాలకు మించి వరి సాగు



కరీంనగర్ మంకమ్మతోట: ఈ యాసంగిలో సైతం జిల్లా రైతులు వరి సాగు వైపే అధికంగా మొగ్గు చూపారు. గతేడాది ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చింది. సందిగ్ధంలో కొందరు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లారు. ఈసారి అలాంటి ప్రకట న ఏమి చేయకపోవడంతో అంచనాలకు మించి వరి సాగు చేస్తున్నారు. గత యాసంగి సీజన్‌లో జిల్లాలో 2,46,893 ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం నమోదైంది. ఈ యాసంగిలో 2,44,000 వరకు వరి విస్తీర్ణం ఉండవచ్చని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనాలు తయారు చేశారు. కానీ అంతకు మించి 2,54,015 ఎకరాల్లో ఇప్పటికే వరి సాగు చేశారు. మరికొన్ని చోట్ల ఇప్పటికీ సాగుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మొత్తంగా అధికారుల అంచనాలకు మించి ఇప్పటికే 7 వేల ఎకరాల వరకు పెరగగా, మరో పక్షం రోజుల్లో వేసే నాట్లతో కలిపి గతేడాదితో పోల్చితే పది వేల ఎకరాలు అధికంగా సాగయ్యే అవకాశముందని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది అధిక వర్షాలు పడడంతో జిల్లాలో భూగర్భ జలాలపై బెంగ లేదు. అంతేగాకుండా కాళేశ్వరం పంపులు తిరిగి పనిచేయడంతో కాలువల కింద పంటలు వేసుకునే వారందరిలో నీటి విడుదలపై భరోసా వచ్చింది. సాగుకు సరిపడా విద్యుత్తు సరఫరా విషయంలో కూడా పెద్దగా ఇబ్బందులుండవనే హామీతో రైతుల్లో సాగుపై మరింత భరోసా కల్గింది. గత రబీ సీజన్‌లో వచ్చిన వరి ధాన్యాన్ని మొత్తంగా ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయడంతో రైతుల్లో కొనుగోళ్లపై ఉన్న అపోహలు తొలిగిపోయినట్లు అయింది. అంతేగాకుండా ప్రపంచ మార్కెట్‌లో వరికి డిమాండ్ ఉండడంతో రబీ ధాన్యాన్ని ప్రైవేట్‌గా మిల్లర్లు సైతం పోటీపడి కొనుగోలు చేశారు. ఈ పరిణామాలు రైతుల్లో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై నమ్మకాన్ని పెంచినట్లు అయింది. సంబంధిత వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ ద్వారా పంటల సాగు వివరాలను పకడ్బందీగా నమోదు చేస్తున్నారు. రైతుల వారీగా నీటి వసతి, అందుబాటులో ఉన్న వనరులు, మార్కెటింగ్ సదుపాయం తదితర వివరాలనూ నమోదు చేస్తున్నారు.

# దళితుల భూముల్లో బోరుబావులు!

తలమడుగు: ఎలాంటి నీటి వసతిలేని దళితుల భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం బోరు బావుల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా 2022–23 ఆర్థిక సంవత్సరం ఆదిలాబాద్ జిల్లాలో దళితుల భూముల్లో బోర్లు వేసి సాగు నీరందించేందుకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, భూగర్భ జల శాఖ సమన్వయంతో బోర్లు వేసేందుకు ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా గత ఎనిమిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన దళితబస్తీ భూముల్లో సాగునీటి సౌకర్యం లేని వారికి బోర్లు వేసేందుకు ప్రాధాన్యం కల్పించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో దళితబస్తీ భూములను అధికారులు పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా దళితబస్తీ కింద 4,700 ఎకరాల భూమిని ప్రభుత్వం దళితులకు పంపిణీ చేసింది. వారందరికీ ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో బోర్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దళితుల అసైన్డ్‌భూములు, గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేసిన భూములకు సైతం బోర్లు వేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 500 దరఖాస్తులు రాగా వాటిని ఉన్నతాధికారులకు నివేదించారు. అనుమతులు రాగానే టెండర్లు పిలిచి బోర్లు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. తాంసి, తలమడుగు, జైనథ్, బేల, భీంపూర్, ఇచ్చోడ, ఆదిలాబాద్, మావల, గుడిహత్నూర్, ఇచ్చోడ తదితర మండలాల్లోని దళితుల భూములను భూగర్భ జల అధికారులు సర్వే నిర్వహించారు. ఉన్నతాధికారుల సిఫారసు మేరకే దళితుల భూముల్లో బోర్లు వేసే స్థలాన్ని నిర్ధారించారు. వారం రోజుల్లో ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ నుంచి అనుమతులు వస్తాయి. ఒక్కో బోరును సుమారు 120 మీటర్ల లోతు వరకు కేసింగ్ పైపు(బోరు బావి కూలిపోకుండా) బిగించనున్నారు.



ఇందులో బోరుబావులు, ట్యూబ్ బావులు ప్రతిపాదించారు. ఒక్కో రైతుకు దాదాపు రూ.లక్ష నుంచి 3.5 లక్షల వరకు వెచ్చించనున్నారు. ట్యూబ్ బావులకు 70నుంచి 80 మీటర్ల లోతు వరకు కేసింగ్ పైపును ఏర్పాటు చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా నీటి వసతిలేని దళితుల భూములను గుర్తించాం. ఇందులో దళితబస్తీ, అసైన్డ్, వివిధ పథకాల ద్వారా పంపిణీ చేసిన భూములకు బోర్లు వేస్తాం. దళితబస్తీ కింద పంపిణీ చేసిన భూములకు మొదటి ప్రాధాన్యం కింద బోర్లు వేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను ఉన్నతాధికారుల అనుమతుల మేరకు పంపించాం. మేనేజింగ్ డైరెక్టర్ నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే టెండర్ల ద్వారా బోర్లు వేస్తాం. విడతల వారీగా లబ్ధిదారులందరికీ పథకాన్ని వర్తింపజేస్తాం. ఏమైనా సందేహాలు ఉంటే సంప్రదించాలి.

# కాసుల కష్టం.. నిర్మాణాలకు నష్టం

## రెండుపడక గదుల ఇళ్ల పురోగతికి అవరోధం

కరీంనగర్: కొసరు పనులతో ఉన్న ఇళ్లను మాత్రం పూర్తిచేయిస్తాం. క్షేత్రస్థాయిలో రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం చాలా కష్టమవుతోంది. నిర్మాణదారులు మధ్యలోనే వదిలేసి వెళ్లిపోతున్నారు. ఏం చేయలేకపోతున్నాం." పేదల సొంతింటి కల రెండు పడకగదుల ఇళ్ల రూపంలో తీరడమనేది జిల్లాలో కష్టసాధ్యమైన ప్రక్రియగా మారింది. కొంచెం అటూ ఇటూగా దశాబ్ద కాలం నుంచి ఆగుతూ.. సాగుతున్న వీటి నిర్మాణాల విషయంలో గుత్తేదారులు బెంబేలెత్తు తున్నారు. బాబోయ్.. ఈ నిర్మాణాలు మావల్ల కాదనేలా చేతులెత్తేస్తున్నారు. సకాలంలో బిల్లులు అందక.. అందే బిల్లులు నిర్మాణాలకు సరిపడక నష్టాల బాట పడుతున్నామని బోరుమంటున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రాంతాల్లో మంజూరైన వేలాది ఇళ్ల



నిర్మాణాల ప్రక్రియ ముందుకు కదలడం లేదు. పునాదిస్థాయి దాటని తీరుతో చాలాచోట్ల ఇవి అందని ద్రాక్షగానే మారిపోయాయి. జిల్లా వ్యాప్తంగా 6,494 ఇళ్లు మంజూరైనా పాలనాపరమైన అనుమతులు అందుకున్న వాటి సంఖ్య 6,360. గ్రామాల్లో రూ.5.04 లక్షలు, పట్టణాల్లో రూ.5.30 లక్షల వ్యయంతో వీటిని నిర్మించేందుకు అప్పట్లో రూ.390.56కోట్లు అంచనా వేశారు.

# పచ్చి మిర్చి.. ఆదాయం జాస్తి



సిద్దిపేట:వరి పంటకు ప్రత్యామ్నాయంగా సన్నమిర్చి పంటను సాగు చేస్తూ చిన్నకోడూరు, నారాయణరావుపేట మండల రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. కూరగాయ పంటల వైపు అన్నదాతలు ఆసక్తి కనబరచాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరిచారు. రెండు మండలాలకు చెందిన పలువురు కర్షకులు సన్న మిర్చి సాగు చేస్తూ అధిక ఆదాయం పొందుతున్నారు. వరికి పెట్టుబడి ఖర్చులు పెరిగాయి. తెగుళ్ల బారిన పడుతున్నాయి. ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో గత కొద్ది సంవత్సరాలుగా మిర్చి వేస్తున్నారు. తక్కువ పెట్టుబడి, కొద్దిపాటి నీటితో అధిక విస్తీర్ణంలో పంట సాగు చేసుకునే అవకాశం ఉండటంతో గంగాపూర్, మాచాపూర్, విఠలాపూర్, చంద్లాపూర్, రామంచ, గుర్రాలగొంది, జక్కాపూర్, మల్యాలలో అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారు. దీనికి తుంపర సేద్య పరికరాలు అవసరం కావడంతో ప్రభుత్వం రాయితీపై అందజేస్తోంది. ప్రస్తుతం రెండు మండలాల్లో 750 ఎకరాల్లో సన్న మిర్చి వేస్తున్నారు. సన్న మిర్చి విక్రయించేందుకు గంగాపూర్, మాచాపూర్ గ్రామాల్లో ప్రభుత్వం ప్రత్యేక మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేసింది. ఇక్కడి నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు మహారాష్ట్రలోని నాందేడ్‌లో విక్రయిస్తుంటారు. ప్రస్తుతం గంగాపూర్ మార్కెట్‌కు 33 టన్నులు తీసుకొచ్చారు. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సిద్దిపేట ఉద్యాన శాఖాధికారి భాస్కర్‌రెడ్డి చెప్పారు. కొన్ని మండలాల్లోనే మిరపకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంకా పెరగాల్సి ఉంది. మార్కెట్ సౌకర్యం ఉండటంతో ధర పలుకుతోంది. దృష్టి పెడితే ఎకరాకు రూ.1.80 లక్షల ఆదాయం పొదవచ్చని ఆయన పేర్కొన్నారు. పది సంత్సరాలుగా మిర్చి పంట సాగు చేస్తున్నా. ఈ ఏడాది రెండు ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన. ఎకరాకు రూ.45 వేల వరకు ఖర్చు వచ్చింది. ఇప్పటి వరకు రెండు సార్లు మిరపకాయలను తెంపిన. గంగాపూర్ మార్కెట్‌లో అమ్మితే రూ.1.20 లక్షలు వచ్చాయి. ఖర్చులు పోనూ రూ.60 వేల వరకు ఆదాయం వచ్చింది. మరో ఎకరంలో రావాల్సి ఉంది. వరితో పోల్చితే దీనితోనే ఎక్కువ ఆదాయం. గ్రామంలో తోటి రైతులు మిర్చి పంట సాగు చేయడం చూసి గత 5 సంవత్సరాలుగా వేస్తున్న. ప్రస్తుతం ఎకరా విస్తీర్ణంలో సాగైంది. రెండు దఫాలుగా కాయలు తెంపి అమ్మిన. రూ.50 వేలు చేతికందింది.

# డంపింగ్ యార్డుపై నిర్లక్ష్యం

హుజూరాబాద్:స్థలం కేటాయించినా.. నిధులున్నా నిర్లక్ష్యమే అలుముకుంది. పనులు ప్రారంభించి మూడేళ్లు దాటినా ముందుకు సాగక అందుబాటులోకి రావడం లేదు. దీంతో తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలని ప్రభుత్వం నిర్దేశించినా ఇక్కడమాత్రం అమలుకు నోచుకోవడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపం.. గుత్తేదారు నిర్లక్ష్యం వల్లే పనుల్లో ప్రగతి కనిపించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాగైతే స్వచ్ఛ లక్ష్యం ఎలా నెరవేరుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. హుజూరాబాద్ పురపాలికలోని 30 వార్డుల్లో 49,305 జనాభా ఉండగా 9,351 నివాసగృహాలు ఉన్నాయి. రోజూ 20 వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు కానీ.. డంపింగ్ యార్డు లేకపోవడంతో మొన్నటి వరకు పట్టణంలో సేకరించిన చెత్తను ఇప్పలనర్సింగాపూర్, సిర్సపల్లి ప్రధాన రహదారులకు ఇరువైపులా జనావాసాల మధ్య పడేశారు. విపరీతమైన దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికుల అభ్యంతరంతో గతంలో డంపింగ్ యార్డు కోసం కేటాయించిన కొత్తపల్లి శివారులోని ఖాళీ స్థలంలో పారబోస్తున్నారు. హుజూరాబాద్ పురపాలికలోని ఇప్పల నర్సింగాపూర్‌లో అయిదెకరాల స్థలాన్ని కేటాయించి రూ.2.18 కోట్ల అంచనా వ్యయంతో మూడేళ్ల క్రితం పనులను ప్రారంభించారు. పొడి చెత్త కోసం రూ.38 లక్షలతో నిర్మిస్తున్న డ్రై రిసోర్స్ సెంటర్(డీఆర్సీ) ఫిల్లర్ల స్థాయిలోనే ఉంది. బయోమైనింగ్ ద్వారా తడి చెత్తను శుద్ధి చేసి తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చేందుకు రూ.12 లక్షలతో చేపడుతున్న మూడు వర్మీకంపోస్టు షెడ్ల నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాలేదు. వేబ్రిడ్జి, ఇతర పనులకు రూ.12 లక్షలు కేటాయించినా ఇంకా టెండర్లు పిలువలేదు. అంతర్గత రహదారులకు రూ.18 లక్షలు, రూ.7.50 లక్షలతో డంపింగ్ యార్డుకు వెళ్లే రహదారి నిర్మాణ పనులు చేయాల్సి ఉంది. రూ.15 లక్షలతో డ్రైనేజీ నిర్మించినా ఇంకా పూర్తిస్థాయిలో పనులు కాలేదు. మొత్తం నిధుల్లో ప్రహరీ నిర్మాణానికే రూ.50 లక్షలు ఖర్చు చేయడం గమనార్హం. మొత్తంగా మూడేళ్లు దాటినా 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. సకాలంలో బిల్లులు చెల్లించక పనులు పూర్తి చేయడం లేదని గుత్తేదారు చెబుతున్నారు. కాగా రెండు నెలల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఏఈ సాంబరాజు తెలిపారు.

## రూ.లక్షలు వెచ్చించినా.. నెరవేరని లక్ష్యం!

సంగారెడ్డి: పట్టణ ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసింది. ఇందుకోసం రూ.లక్షలు వెచ్చించింది. పరికరాలకు అదే తరహాలో ఖర్చు చేసి, నెలలు గడుస్తున్నా ప్రారంభోత్సవాలకు నోచుకోవడం లేదు. సంగారెడ్డి రిక్షా కాలనీ, అమీన్‌పూర్ శ్రీవాణి నగర్, సదాశివపేట పట్టణం పాత సీహెచ్‌సీ కేంద్రంలో, అందోలు గూడెం, నారాయణఖేడ్‌కు వీటిని మంజూరు చేశారు. ఆయా ప్రాంతాల్లో భవనాల ఆధునికీకరణకు రూ.13లక్షలు, రూ.2లక్షలు ఫర్నిచర్‌కు వెచ్చించారు. ఇందులో నారాయణఖేడ్‌లో మాత్రమే సేవలను ప్రారంభించారు. ప్రస్తుతం అందులో కంటి వెలుగు వైద్య శిబిరం కొనసాగు తోంది. మిగిలిన నాలుగు చోట్ల ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఆయా ఆసుపత్రులను ప్రారంభించాలని సూచించినా, అడుగు ముందుకు పడలేదు. ఇప్పటికైనా ప్రారంభించాలని కోరుతున్నారు. జిల్లాలో నాలుగు చోట్ల బస్తీ దవాఖానాలను ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని వాటి ప్రారంభోత్సవాలకు చర్యలు తీసుకుంటాం.

# కబ్జా కోరల్లో.. కాల్వ కట్టలు?



నేరేడుచర్ల,:ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సంబంధించిన స్థలాల కబ్జా యథేచ్ఛగా సాగుతున్నా.. ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. తాజాగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో ఫత్తేపురం ఆర్-8 ఎత్తిపోతల పథకం పక్కన ఎడమ కాల్వ కట్ట స్థలాన్ని చదును చేసి, మడులుగా మార్చి సాగర్ ఎడమ కాల్వకు పైప్‌లైన్లు వేసి సాగుకు సిద్ధం చేశారు. ప్రభుత్వం సాగర్ ప్రధాన కాల్వతో పాటు మేజర్లకు బౌండరీలు గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని గతేడాది నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించిన విషయం విదితమే. దీనికి సంబంధించి కొన్నిచోట్ల మార్కింగ్ సైతం ఇచ్చారు. ఒకరిని చూసి ఒకరు కాస్త వెడల్పుగా ఉన్న చోట ఆక్రమణలు జరిపి వరి సాగు చేపడుతున్నారు. ఎడమ కాల్వకు ఇరువైపులా కట్టలతో పాటు కొన్ని చోట్ల విశాలంగా స్థలాలు వదిలారు. ఆ స్థలాలను వినియోగించేవారు చాలా చోట్ల ఆక్రమించడంతో కట్టల పరిధి సైతం తగ్గిపోతోంది. కాల్వ కట్టల వెంట నిల్వ ఉంచిన ఎత్తయిన మట్టి గుట్టలు కాస్తా కనుమరుగై పోతుండటంతో భవిష్యత్తులో కాల్వ కట్టలకు గండ్ల ముప్పు పెరగనుంది. ఇదే పంచాయతీ పరిధిలో సాగర్ కాల్వల నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన ప్లాంట్ స్థలాలు సైతం ఇప్పటికే ఆక్రమణల పాలయ్యాయి. మేడారం శివారులోనూ కాల్వ కట్టల ఆక్రమణ ఎక్కువగా ఉంది. జాన్‌పహాడ్ మేజర్ పరిధిలోని ఆర్-3 కాల్వను నేరేడుచర్ల పట్టణంలో ఓ వైపు కట్ట రెండు, మూడు కిలోమీటర్ల మేర పూర్తిగా ఆక్రమించేశారు. దీనికి తోడు పట్టణవాసులు కాల్వలో వ్యర్థాలు పోస్తుండటంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మిర్యాలగూడ, హుజూర్‌నగర్ ప్రాంతాలలో కాల్వకట్టల ఆక్రమణలపై పలుసార్లు స్థానికులు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదు. ఆక్రమణలకు గురవుతున్న స్థలాన్ని రెవెన్యూశాఖ హరితహారం, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం ఏడెకరాల వరకు గ్రామపంచాయతీకి అప్పగించింది. ఈ ఆక్రమణలను వారే నిలువరించాల్సి ఉంటుంది. సాగర్ ఎడమ కాల్వ స్థలాలను ఆక్రమిస్తున్న విషయం వాస్తవమే. ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇస్తే తప్ప వీటిని ఆపలేని పరిస్థితి. చాలా చోట్ల ఇప్పటికే కాల్వ స్థలాల ఆక్రమణలు జరిగాయి. ఫత్తేపురం వద్ద జరుగుతున్న ఆక్రమణలను నిలువరిస్తాం.

# చిరు వ్యాపారుల బతుకుల్లో ఆర్థిక వెలుగు



వనపర్తి, :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పురపాలికల్లోని వీధి వ్యాపారుల అభ్యున్నతికి పెద్దపీట వేయడంతో వారిలో భరోసా పెరిగింది. వేలకు వేల రూపాయల అద్దెలు, రూ.లక్షల్లో అడ్వాన్సులు చెల్లించలేక రహదారుల వెంట చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఆర్థికంగా మరింత చేయూతనిచ్చేందుకు కేంద్రం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటా యించింది. మూడేళ్ల క్రితం కొవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో రోజూ ఫుట్‌పాత్‌లపై కూర్చుని చిరు వ్యాపారాలు చేసుకునే వీధి వ్యాపారుల జీవితాలు ఒక్కసారిగా కుదేలయ్యాయి. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి వీధి వ్యాపారులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి స్వనిధి (ఆత్మనిర్భర్) పథకాన్ని ప్రవేశపెట్టి చేయూతనిచ్చింది. పట్టణ పేదల నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సర్వే చేయించి, అర్హులైన చిరు వ్యాపారులను గుర్తించి, వారికి గుర్తింపుపత్రాలిచ్చారు. ఎంపికచేసిన వారికి మొదటి, రెండో విడతల్లో రుణ సాయం అందించి ఆదుకుంది. వన పర్తి జిల్లాలోని అయిదు పురపాలక సంఘాల్లో కలిపి మొత్తం 6611 మంది వీధివ్యాపారులున్నట్టు గుర్తించి గుర్తింపుపత్రాలు ఇచ్చారు. వీరి ఉపాధిని మెరుగుపరిచేందుకు ఆత్మనిర్భర్ పథకం కింద మొదటి విడతగా రూ.10 వేలు అందించారు. డబ్బు తీసుకున్నవారు సకాలంలో చెల్లిస్తే రెండో విడతలో రూ.20 వేలు ఇచ్చారు. తాజాగా కేంద్ర ప్రభుత్వ ప్రకటనలో ఈ రుణపరిమితి రూ.లక్ష వరకు పెరగనుంది. ఆత్మనిర్భర్ పథకం కింద కూరగాయల వ్యాపారానికి రెండు విడతల రుణం తీసుకున్నా. మార్చి నుంచి రుణం పెంచి ఇస్తారని తెలిసింది. మేము కంతులు చెల్లించిన దాన్ని బట్టి రూ.లక్ష వరకు రుణమిస్తారని అంటున్నారు. అలాగైతే నా కూరగాయల దుకాణాన్ని మరింతగా విస్తరించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటా. కరోనా కాలంలో పండ్ల వ్యాపారం పూర్తిగా కుదేలై అప్పు పుట్టలేదు. దీంతో పురపాలిక ద్వారా రుణాలిస్తున్నారని తెలిసి దరఖాస్తు చేసుకున్నా. రూ.10 వేల సాయం అందించారు. ఇచ్చిన రుణాన్ని చెల్లించేశా. మళ్లీ రుణం తీసుకుని వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటా. కేంద్రం అందించే ఆర్థిక సాయాన్ని వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి. దీన్ని కుటుంబ ప్రగతికి ఓ నిచ్చెనగా చేసుకొని, ఆర్థిక ప్రగతి దిశగా సాగాలి. ఏప్రిల్ నుంచి ఆరంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో రుణ పరిమితి రూ.లక్ష వరకూ పెరగనుంది. అందుకే చిరు వ్యాపారులు చక్కగా తమ వ్యాపారాభివృద్ధికి ఇప్పటినుంచే చక్కటి ప్రణాళిక వేసుకొని, నిధుల్ని సద్వినియోగం చేసుకోవాలి.

# పంచాయతీల్లోనూ జనన, మరణ ధ్రువపత్రాలు



ధన్వాడ:జ నన, మరణ ధ్రువపత్రాల జారీలో ప్రస్తుతం మున్సిపాలిటీల్లో అమలు అవుతున్న విధానాన్ని గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం విస్తరించింది. దరఖాస్తును మీ సేవ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలి. ఈ వివరాలను పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించుకున్నాక రికార్డుల్లో నమోదు చేసి ధ్రువపత్రం జారీ చేస్తారు. దీని ఆధారంగా మీ సేవ కేంద్రంలో పత్రాలు పొందవచ్చు. పారదర్శకతకు అవకాశం : చాలా మంది జనన, మరణ ధ్రువపత్రాలు అవసరం వచ్చినప్పుడే కార్యాలయాల చుట్టూ తిరుగుతారు. ఏళ్ల కిందట మరణించిన వ్యక్తుల ఆధారాల సేకరణ కష్టమవుతుంది. న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం లేకపోలేదు. జనన,మరణ వివరాలను కార్యదర్శి రికార్డుల్లో నమోదు చేసి ఏడాది పాటు పంచాయతీల్లోనే ఉంచుకుంటారు. అనంతరం శాశ్వతప్రతిపాదికన వాటిని తహసీల్దార్లకు అప్పగిస్తారు. వాటి ఆధారంగా ధ్రువపత్రాలు జారీ చేస్తారు. ప్రస్తుత కొత్త విధానం ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేసినట్లయ్యింది. ఈ పత్రాలు లేని పక్షంలో సంక్షేమ పథకాలతో సహా ఇతర చిక్కులకు దారి తీసిన ఉదంతాలూ ఉన్నాయి. పత్రాలు కావాల్సిన వారు మీ సేవలో రూ.45 చెల్లించి రాష్ట్రంలో ఎక్కడి నుంచైన పొందే అవకాశం ఉంది. ఆన్‌లైన్ దరఖాస్తు నెంబరు ఎప్పటికీ భద్రంగా ఉంటుంది. మరణించిన వ్యక్తి పేరున ఒకసారి ధ్రువపత్రం జారీ అయితే ఎవరి ప్రమేయం లేకుండానే ఆసరా పింఛను, రేషన్ బియ్యం, ఓటరు కార్డు రద్దవుతుంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో కంప్యూటర్ల కొరత వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 13 మండలాలు, 280 గ్రామ పంచాయతీలు ఉంటే 50 లోపు పంచాయతీ కార్యాలయాలకే కంప్యూటర్లు అందజేశారు. వీటి నిర్వహణకు కార్యదర్శులకు ఎలాంటి శిక్షణ ఇవ్వలేదు. ధన్వాడ మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం నాలుగు పంచాయతీలకే కంప్యూటర్లు అందజేశారు. వీటి నిర్వహణపై శిక్షణ ఇవ్వని కారణంగా రెండు కంప్యూటర్లను మండల పరిషత్ కార్యాలయంలో ఉంచి ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించుకొని ఆపరేట్ చేస్తున్నారు. ప్రస్తుతం కంప్యూటర్లు లేని పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్‌కే జనన, మరణ దరఖాస్తుదారుడి వివరాలు తెలియజేయాల్సి వస్తోంది. ఈకారణంగా ధ్రువపత్రాల జారీలో జాప్యం జరిగే అవకాశం ఉంది. ప్రతి పంచాయతీకి కంప్యూటర్లు అందజేస్తే లక్ష్యం నెరవేరడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి. ప్రతి గ్రామ పంచాయతీకి ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్ ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన. దీనిపై సాధ్యమైనంత త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల పరిషత్ కార్యాలయంలోని కంప్యూటర్ల ద్వారా వివరాలు నమోదు చేసుకొని జనన, మరణ ధ్రువపత్రాలు జారీ చేస్తున్నాం.

# ఇళ్లకు సౌర వెలుగులు



మహబూబ్‌నగర్ :విద్యుత్తు బిల్లు భారీగా రావటం పేద, మధ్య తరగతి కుటుంబాలకు భారంగా మారుతోంది. సరఫరాలో తరచూ అంతరాయాలు తలెత్తుతుండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సౌర విద్యుత్తు యూనిట్ ఏర్పాటు చేసుకుంటే ఈ ఇబ్బందులేవీ ఉండవు. ఎవరి ఇళ్లపై వారు తమకు అవసరమైన సామర్థ్యం మేరకు సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకొని విద్యుత్తును వినియోగించుకునే అవకాశంఉంటుంది. ఈ దిశగా మహిళా సంఘాల సభ్యులను గ్రామీణాభివృద్ధి శాఖ సమాయత్తం చేస్తోంది. జిల్లాకు 200 – 300 యూనిట్ల లక్ష్యం : రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టీఎస్ రెడ్కో) మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలకు ఈ ఏడాదికి 250–300 వరకు సౌర విద్యుత్తు యూనిట్లను కేటాయించింది. జోగులాంబ గద్వాల జిల్లాకు మాత్రం 200 యూనిట్లు కేటాయించింది.. వీటిని సద్వినియోగం చేసుకునేలా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించేందుకు డీఆర్డీఏ సిబ్బంది, పురపాలికల్లో మెప్మా సీసీలను అధికారులు సమయాత్తం చేశారు. సౌర విద్యుత్తు యూనిట్ ఏర్పాటు చేసుకోవాలంటే లబ్ధిదారుకు ఆర్‌సీసీ మిద్దె కలిగిన ఇల్లు ఉండాలి. ప్రస్తుతం వారి గృహానికి నెలకు రూ. 160 నుంచి రూ.225 వరకు విద్యుత్తు బిల్లు వస్తూ ఉండాలి.

# ధరణిలో పేరు కనిపిస్తే.. మళ్లీ విక్రయం !



నాగర్‌కర్నూల్:ధరణి రాక ముందు భూముల రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత మ్యుటేషన్ చేయించుకోకపోతే ఆ భూములన్నీ మళ్లీ ధరణిలో పాత పేర్లపైనే కనిపిస్తున్నాయి. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు ఆయా భూములు తమవే అంటూ మళ్లీ అమ్ముకుంటున్నారు. భూముల ధరలు పెరగటంతో అనేక వివాదాలకు దారి తీస్తున్నాయి. ధరణిలో పాత యజమానుల పేర్లు వస్తున్నా.. తహసీల్దార్లు ఏమి చేయలేకపోతున్నారు. బాధితులు సంప్రదిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచిస్తున్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్లలో నిర్వహించే ప్రజావాణికి సైతం 90 శాతం దరఖాస్తులు భూ వివాదాలకు సంబంధించినవే ఉంటున్నాయి. కోర్టులకు వెళ్లిన సర్వే నంబర్లన్నింటికి ధరణిలో ఎలాంటి లావాదేవీలు జరుపకుండా నిలిపివేస్తున్నారు. దీంతో చాలా మంది రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం రోడ్డులో రమేశ్ 1.20 ఎకరాల భూమిని ధరణి రాకముందు కొనుగోలు చేశారు. మ్యుటేషన్ చేయించుకునే సమయంలోనే ధరణి వచ్చేసింది. ధరణిలో రమేశ్‌కు అమ్మిన వ్యక్తి పేరు కనిపించింది. దీంతో ఆ భూమిని పాత యజమాని మళ్లీ ఇతరులకు అమ్ముకున్నాడు. ఆ భూమి విలువ ప్రస్తుతం రూ.40లక్షలు. దీంతో రమేశ్ ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. నాగర్‌కర్నూల్ మండలం నాగనూల్ శివారులో మధుసూదన్ 1.30 ఎకరాల భూమిని కొనుగోలు చేసి మ్యుటేషన్ చేయించుకోలేదు. ఆ తర్వాత అతను మ్యుటేషన్‌కు వెళ్లే సరికే ఆ భూమి ఇద్దరి చేతులు మారింది. దీనికి పక్కనే ఉన్న ఆరు ఎకరాల భూమి ఇదే సర్వే నంబరు కావడం, ఎకరా భూమి రూ.40లక్షలకు పైగా ఉండటంతో వివాదాస్పదమైంది. నిత్యం ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. కొల్లాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో ధరలు పెరుగటంతో గతంలో అమ్మిన వారే ధరణిలో తమ పేర్లు వచ్చాయనే నెపంతో మళ్లీ అమ్ముకున్న సంఘటనలు 10 వరకు ఉన్నాయి. అవన్ని ఇప్పుడు కోర్టు వివాదంలో నడుస్తున్నాయి. ధరణి కంటే ముందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు ధరణిలో పాత పేర్లే వస్తే పెండింగ్ మ్యూటేషన్ కింద ధరఖాస్తులు చేసుకోవాలి. అప్పటికే ధరణిలో పేరు ఉన్న వ్యక్తి నిజాయతీ తప్పి లావాదేవీలు జరిపితే కోర్టుకు వెళ్లాల్సిందే. న్యాయస్థానం ద్వారా ఆదేశాలు తెచ్చుకొని అమలు చేసుకోవాలి. ఇప్పుడు అలాంటివి సరిచేయటానికి తహసీల్దార్ల వద్ద ఎలాంటి అధికారాలు లేవు. కొన్ని చోట్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. తమ పరిధిలో ఉన్నవి చాలా వరకు భూముల సమస్యలను పరిష్కరిస్తున్నాం. కోర్టుల్లో పెండింగ్‌లో ఉంటేనే పెండింగ్‌లో ఉంటున్నాయి.

# వరుస కడుతున్న వలస కూలీలు



మోర్తాడ్, : పసుపు పంట వచ్చిందంటే ఆర్మూర్ డివిజన్ ఒక కళ సంతరించుకుం టుంది. ఈ ప్రాంతం లో పసుపు పంటను రైతులు అధికంగా పండించడమే అందుకు కారణం. పసుపు పంట చేతికి వచ్చిందంటే పసుపు తవ్వకం నుంచి మార్కెట్‌కు తరలించే వరకు కూలీల అవసరం ఉంటుంది. పసుపు తవ్వకాల నుంచి ఉడకబెట్టేందుకు మహారాష్ట్ర నుంచి కూలీలు ఈప్రాంతానికి తరలివస్తారు. మహారాష్ట్రలోని నాందేడ్‌తోపాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి వేల సంఖ్యలో కూలీలు డిసెంబర్ మాసంలోనే ఇక్కడికి వస్తారు. మా ర్చి వరకు ఇక్కడే ఉంటారు. దాదాపు మూడు వేలకు పైగా కూలీలు మహారాష్ట్ర నుంచి ఇక్కడికి తరలివస్తారని అంచనా. పసుపు తవ్వకాల నుంచి పసుపును మార్కెట్‌కు తరలించే వరకు వివిధ రకాల పనుల కోసం మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ జిల్లాకు దాదాపు మూడు వేలకు పైగా కూలీలు ఏటా తరలివస్తుంటారు. ఇక్కడి ప్రాంత రైతులతో సమాచారాన్ని అందుకొని కుటుంబాలతోసహా తరలివచ్చి నాలుగు నెలలపాటు ఇక్కడే ఉంటారు. పసుపు ఆవిరిపట్టే యంత్రాలు కలిగి ఉన్న రైతులు కూలీల గ్యాంగులను ఇక్కడికి రప్పిస్తారు. ఒక్కో గ్యాంగ్‌లో ఎనిమిది నుంచి పది మంది వరకు ఉంటారు. ఈవిధంగా ఆర్మూర్ డివిజన్‌లో దాదాపు మూడు వందల వరకు ఆవిరియంత్రాలు ఉంటాయి. దాదాపు మూడు వేల మంది కూలీలు ఈప్రాంతానికి తరలివస్తుంటారు. పసుపు ఉడకబెట్టే కూలీలను ఎక్కడ చూసినా మహారాష్ట్రకు సంబంధించిన వారే ఉంటారు. పసుపు సీజన్‌లో వచ్చిన కూలీలు ఒక్కొక్కరు కనీసం రూ.40–50వేల వరకు సంపాదించుకుని తిరిగి వెళ్తారు. ఆవిరియంత్రం ద్వారా పసుపును ఉడకబెట్టే మహారాష్ట్ర గ్యాంగులకు డ్రమ్ము పసుపు ఉడకబెట్టినందు కు రూ.80 చెల్లిస్తారు. వీరు రోజుకు కనీసం 50 డ్ర మ్ముల పసుపును ఉడకబెడతారు. దీంతోపాటు పసుపు తవ్వకానికి వెళ్తుంటారు. సీజన్ ముగిసే వర కు కూలీలు ఇక్కడే ఉంటారు. వీరు గత 15సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి పసుపు సీజన్‌లో వస్తున్నారు. మా గ్రామంలో కూడా కూలీ పనులే చేస్తుంటాం. పసుపు సీజన్ వచ్చిందంటే ని జామాబాద్ జిల్లాకు వస్తాం. పసుపు సీజన్ పూర్తయినంక తిరిగి వెళ్తాం. మాగ్యాంగ్‌లో ఎనిమిది మందిమి ఉన్నాం. ప్రతి రోజూ కనీసం రూ.500 ఒక్కో మనిషికి వచ్చేలా చూసుకుంటాం. మేము 15ఏండ్లుగా ఇక్కడికి వస్తున్నాం. మిషన్ ఓనర్ ఫోన్ చేయగానే ఇక్కడికి బయల్దేరుతాం. అందరం కలిసి పసుపును ఉడకబెట్టే పనులు చేస్తాం. ఒక్క డ్రమ్ము పసుపునకు రూ.80 ఇస్తారు. రోజుకు దాదాపు 50 డ్రమ్ముల పసుపును ఉడకబెడతాం. సీజన్ ముగిసిన తర్వాత ఇంటికి వెళ్తాం.

# బడ్జెట్ వచ్చినా చెల్లింపులేవీ?



మోత్కూరు, : ఒక నెల వేతనం ఆలస్యమైతే నలుగురైదుగురు సభ్యులున్న కుటుంబాన్ని పోషించేందుకు యజమాని నానా ఇబ్బంది ఎదుర్కొంటాడు. అలాంటిది ఈ విద్యా సంవత్సరంలో హాస్టళ్లు తెరిచిన నాటి నుంచి ఎనిమిది నెలలుగా విద్యార్థుల డైట్ బిల్లును ప్రభుత్వం చెల్లించలేదు. దీంతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించేందుకు వార్డెన్లు తంటాలు పడుతున్నారు. అయినా ప్రభుత్వానికి పట్టడంలేదని వసతి గృహాల సంక్షేమాధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహాలకు సరుకులు సరఫరా చేసేందుకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించి కాంట్రాక్టర్లకు అప్పగించాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్లు పాలు, పెరుగు, కూరగాయలు, నిత్యావసర సరుకులు సరఫరా చేస్తారు. కాగా, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రభుత్వం టెండర్లు నిర్వహించలేదు. దీంతో వసతి గృహ సంక్షేమాధికారులు సొంతంగా డబ్బు చెల్లించి సరుకులు సరుకులు సమకూర్చుతున్నారు. ఇంటి అవసరాలకు వాడాల్సిన వేతనాన్ని విద్యార్థులకు భోజనం అందించేందుకు వినియోగిస్తున్నారు. అంతేగాక దొరికిన చోటల్లా అప్పు చేసి విద్యార్థుల ఆకలి తీరుస్తున్నారు. ఎనిమిది నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 47 గిరిజన సంక్షేమ, 78 వెనుకబడిన తరగతుల సంక్షేమ, 80 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయి. మొత్తం 205 హాస్టళ్లలో సుమారు 25వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరికి పౌష్టికాహారం అందించేందు ప్రభుత్వం డైట్ బిల్లులు చెల్లిస్తోంది. 1 నుంచి 7వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు రూ.950 ఇస్తోంది. అదేవిధంగా 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.1100 చొప్పున, కళాశాల విద్యార్థులకు రూ.1500 చొప్పున డైట్ బిల్లు చెల్లిస్తోంది. ఈ ధరలు రెండేళ్ల క్రితం నిర్ణయించిన కాగా, ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసర సరకుల ధరలు రెట్టింపయ్యాయి. అయినా ప్రభుత్వం డైట్ బిల్లును మాత్రం పెంచలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్సీ, బీసీ సంక్షేమ విద్యార్థుల వసతి గృహ అధికారులకు హాస్టళ్లు తెరిచిన నాటి (జూన్)నుంచి ఎనిమిది నెలలుగా డైటు బిల్లుల చెల్లింపులు నిలిచాయి. బిల్లులు చేసి ట్రెజరీల్లో ఇచ్చి రెండుమూడు నెలలైనా బిల్లులు మంజూరు కావడంలేదు. గత ఏడాది అక్టోబరు వరకు బడ్జెట్ రిలీజ్ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే అక్టోబరు వరకు బిల్లులు చేసి ట్రెజరీలకు పంపగా, నేటికీ ఒక్క రూపాయి చెల్లించలేదని వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ట్రెజరీలకు పంపిన బిల్లులు నాలుగైదు రోజుల్లో మంజూరు కావడంతోపాటు బ్యాంకుకు వెళ్లేవి. దీంతో వార్డెన్లు బ్యాంకుకు వెళ్లి డబ్బు తీసుకునేవారు. కాగా, ప్రస్తుతం ట్రెజరీలకు పంపిన బిల్లులు మంజూరయ్యాక ఈ–కుబేర్‌కు వెళ్తున్నాయి. ప్రభుత్వ ఆర్థికశాఖ ఈ–కుబేర్ బిల్లులకు డబ్బు చెల్లిస్తుంది. అయితే చెల్లింపులపై ఆర్థికశాఖ ఆంక్షలు విధించడంతో ఈ–కుబేర్‌కు వెళ్తున్న బిల్లులకు డబ్బు మంజూరవడం లేదు.

# అటవీశాఖ అర్బన్ పార్కు త్వరలో ప్రారంభం



నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ డివిజన్ అటవీశాఖ పరిధిలో నెల్లికల్లు బీట్‌లో రూ.1.50 కోట్లతో 250ఎకరాల్లో ఏర్పాటు చేసిన అటవీశాఖ అర్బన్ పార్కును త్వరలో ప్రారంభిస్తామని అటవీశాఖ రీజినల్ డైరెక్టర్ త్రినాథ్‌కుమార్ తెలిపారు. సాగర్ హిల్‌కాలనీ అటవీశాఖ కార్యాలయాన్ని సందర్శించి, తర్వాత బుద్ధవనం ప్రాజెక్టును తిలకించారు. సమ్మక్క–సారక్క దేవాలయం సమీపంలో నెల్లికల్లు బీట్‌లో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కును పరిశీలించారు. పార్కులో నాటిన మొక్కలను మనుబోతులు తింటుడాన్ని గమనించిన ఆయన మనుబోతులు తినని మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. నేరేడు మొక్కలు ఇతర జంతువులు తినకుండా ఉన్నాయని వాటిని ఎక్కువగా నాటాలని సూచించారు. అర్బన్ పార్కులో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున్న అడవిలో జంతువలు దహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన సాసర్ ట్యాంకుల్లో నీళ్లు ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఎఫవో రాంబాబు, సాగర్ ఎఫ్‌డీవో సర్వేశ్వర్, ఎఫ్‌ఎసవో రమేష్ ఉన్నారు. నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బుద్ధవనం ప్రాజెక్టును అటవీశాఖ రీజనల్ డైరెక్టర్ త్రినాథ్ కుమార్ సందర్శించారు. అటవీశాఖ డివిజన్ పరిధిలో అబివృద్ధి పనుల పరిశీలించేందుకు నాగార్జునసాగర్‌కు వచ్చిన ఆయన బుద్ధవనాన్ని సందర్శించారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com